


## దేశంలో కరోనా విజృంభణ..

5 నెలల గరిష్ఠానికి రోజువారీ కేసులు 2


# మనం

f 🐦 ◎ /manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..


తిరుపతి | సోమవారం • 27-3-2023 • సంపుటి:7 • సంచిక:81 • పేజీలు:8 • వెల:రూ.5

AMARAVATHI | ANANTHAPURAM | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHBUBNAGAR | WARANGAL | KHAMMAM


చైత్రమాసం, సోమవారం, తిథి: షష్ఠి, సా. 5.28 వరకు, నక్షత్రం: రోహిణి, మ.3.27 వరకు, తదుపరి మృగశిర, వర్జ్యం: సా.9.32-11.17 వరకు, దుర్ముహూర్తం: ఉ.11.57-మ.12.45 వరకు, రాహుకాలం: ఉ.7.49-9.20 వరకు

## బెలారస్‌లో అణ్వాయుధాల మోహరింపు

### పుతిన్ కీలక నిర్ణయం



మాస్కో: బెలారస్‌లో వ్యూహాత్మక అణ్వాయుధాలను ఉంచే యోచనలో ఉన్నట్లు రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ తెలిపారు. ఉక్రెయిన్‌పై యుద్ధం విషయంలో పాశ్చాత్య దేశాలతో ..మిగతా 2లో

# క్రాస్ ఓటింగ్‌పై ఆధారాలుంటే చూపించాలి



నన్ను తప్పించేందుకు నాలుగు నెలల క్రితమే కుట్ర

నాలుగు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నా

ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి రాలేదు

భవిష్యత్‌పై ఇంకా నిర్ణయం తీసుకోలేదు

ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి

### నాపై ఆరోపణలు చేసే స్థాయి సజ్జలకు లేదు : ఎమ్మెల్యే ఆనం

హైదరాబాద్, మార్చి 26 (మనం న్యూస్): వైసీపీ తనను సస్పెండ్ చేయటం పైన సీనియర్ నేత ఆనం రామనారాయణ రెడ్డి స్పందించారు. తాను క్రాస్ ఓటింగ్ చేసినట్లు ఆధారాలు ఉంటే చూపించాలని సవాల్ చేసారు. తాను టీడీపీ నుంచి డబ్బులు తీసుకొని క్రాస్ ఓటింగ్ చేసానని ఆరోపించిన సజ్జల ఎన్ని కోట్లు తీసుకున్నారని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం పని తీరుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్‌లో ఏ పార్టీలో చేరాలనే అంశంపైన అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటానని స్పష్టం చేసారు. గత నాలుగు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నానని.. ఏనాడూ ప్రజాస్వామ్య విలువలు ఇంతలా దిగజారలేదని అన్నారు. అధికార పార్టీలో ఉన్న ఎమ్మెల్యేలకు ఇలాంటి పరిస్థితి రావడం చాలా దారుణమని చెప్పారు. ఎంతో మంది పెద్ద నేతలతో పనిచేశానని.. ఎప్పుడూ ఇలాంటి పరిస్థితులు చూడలేదన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారంటూ పార్టీ నుంచి వైసీపీ సస్పెండ్ చేసిన నేపథ్యంలో ఆనం మీడియాతో మాట్లాడారు. పరోక్షంగా వైకాపా, సీఎం జగన్, ప్రభుత్వ సలహాదారు ..మిగతా 2లో



# త్వరలో రిటర్న్ గిఫ్ట్ ఇస్తా

జగన్ దెబ్బకు మైండ్ బ్లాక్ అయింది

బినామీగా ఉండనందుకే నన్ను తప్పించారు

సజ్జల రామకృష్ణారెడ్డితో ప్రాణహాని

ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి

హైదరాబాద్, మార్చి 26 (మనం న్యూస్): మహిళా ఎమ్మెల్యే అని కూడా చూడకుండా తనపై ఇష్టారీతిన విమర్శలు చేస్తున్నారని తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి అన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారనే ఆరోపణలతో వైసీపీ ఆమెను సస్పెండ్ చేసింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో శ్రీదేవి మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం జగన్, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాను అమ్ముడుపోయినట్లు ఆరోపణలు చేసిన వారికి త్వరలోనే రిటర్న్ గిఫ్ట్ ఇస్తానని ఉండవల్లి శ్రీదేవి వ్యాఖ్యానించారు. వైసీపీ దందాలు, ..మిగతా 2లో



## అవయవదానానికి ముందుకు రావాలి..

### ప్రధాని నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, మార్చి 26: అవయవదానానికి ముందుకు రావాలని ప్రధాని నరేంద్ర మోదీ దేశవాసులకు పిలుపునిచ్చారు. ఈ ప్రక్రియను సులభతరం చేసేలా, పౌరులను ఈ దిశగా ప్రోత్సహించేలా తమ ప్రభుత్వం ఏకీకృత విధానాన్ని రూపొందిస్తోందని చెప్పారు. ఆదివారం నిర్వహించిన 99వ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఇటీవల కొన్ని రాష్ట్రాల్లో కరోనా కేసులు పెరుగుతుండటంపైన ప్రజలను అప్రమత్తం చేశారు. తగిన జాగ్రత్తలు ..మిగతా 2లో



## గ్యాస్ ధరల పరిమితిపై కేంద్రం పరిశీలన!

న్యూఢిల్లీ, మార్చి 26: సీఎన్జీ, వంట గ్యాస్ వినియోగదారులకు ఊరటనిచ్చే నిర్ణయం కేంద్రమంత్రి వర్గం తీసుకోబోతోంది. దేశంలో ఉత్పత్తి చేసిన సహజ వాయువు ధరలపై పరిమితిని విధించడాన్ని కేంద్ర మంత్రివర్గం త్వరలో పరిశీలించే అవకాశం ఉందని తెలిసింది. స్థానికంగా ఉత్పత్తి చేసిన సహజ వాయువు ధరలను ప్రభుత్వం ద్వైవార్షికంగా అంటే ఏటా రెండు సార్లు నిర్ణయిస్తుంది. ఈ సహజవాయువును వాహనాల్లో ఉపయోగించే సీఎన్జీగా, వంట గ్యాస్‌గా, విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు, ఎరువుల తయారీకి వినియోగిస్తారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధం నేపథ్యంలో ఇంధన ధరలు ప్రపంచవ్యాప్తంగా పెరిగిపోయాయి. దేశంలో ఉత్పత్తి చేసిన గ్యాస్ ధరలు కూడా ..మిగతా 2లో

# టీడీపీ నాకు రూ.10 కోట్లు ఆఫర్ చేసింది..

### ఎమ్మెల్యే రాపాక సంచలన ఆరోపణలు



అమరావతి, మార్చి 26 (మనం న్యూస్): ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కి పాల్పడ్డారన్న నెపంతో నలుగురు ఎమ్మెల్యేల్ని వైసీపీ అధిష్టానం వేటు వేసిన సంగతి తెలిసిందే. అంతేకాదు.. ఆ ఎమ్మెల్యేలు టీడీపీకి అమ్ముడుపోయారని, రూ.10 నుంచి రూ.20 కోట్ల దాకా డబ్బులు కూడా తీసుకున్నారని అధికార పార్టీ ఆరోపణలు చేసింది. ఈ ఆరోపణలకు బలం చేకూర్చేలా తాజాగా ఎమ్మెల్యే రాపాక సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకే మొదటి బేరం వచ్చిందని, టీడీపీ తనకు రూ.10 కోట్లు ఆఫర్ చేసిందని కుండబద్దలు కొట్టారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన ఓటుని అమ్ముకుని ఉంటే.. తనకు రూ.10 కోట్లు వచ్చి ఉండేవని బాంబ్ పేల్చారు. రాజోలు నియోజకవర్గంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఎమ్మెల్యే ..మిగతా 2లో

# ఉండవల్లి కాదు, ఊసరవెల్లి శ్రీదేవి..

నటి శ్రీదేవి కంటే అద్భుతంగా నటిస్తున్నారు

మంత్రి గుడివాడ అమర్నాథ్



అమరావతి, మార్చి 26 (మనం న్యూస్): ఎమ్మెల్సీ ఎన్నికల్లో సస్పెండ్‌కు గురైన ఎమ్మెల్యే శ్రీదేవిపై మంత్రి అమర్నాథ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆమెను ఉండవల్లి శ్రీదేవి అనేదాని కంటే ఊసరవెల్లి శ్రీదేవి అని పేరు మార్చుకుంటే బెటరని సూచించారు. సినీనటి శ్రీదేవి కంటే ఎమ్మెల్యే శ్రీదేవి అద్భుతంగా నటిస్తున్నారని సెటైర్లు వేశారు. ఎన్నికల రోజు ఆమె ఓటు వేసి వచ్చిన తర్వాత తనకు అనుమానం కలిగిందని, అయితే ..మిగతా 2లో



## మరో పావు శాతం వడ్డన తప్పదు..

### ఆర్బీఐ వడ్డీరేట్ల పెంపుపై నిపుణుల అంచనా

ముంబయి, మార్చి 26: ద్రవ్యోల్బణం ఇంకా ఆర్బీఐ లక్ష్యిత పరిధి కంటే ఎగువనే ఉంది. మరోవైపు అమెరికా ఫెడరల్ రిజర్వ్ సహా ఇతర దేశాల కేంద్ర బ్యాంకులు సైతం కఠిన ద్రవ్య విధానాన్నే కొనసాగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్బీఐ వచ్చే పరపతి విధాన సమీక్షలో వడ్డీరేట్లను మరో 25 బేసిస్ పాయింట్లు పెంచే అవకాశం ఉందని నిపుణులు ..మిగతా 2లో

## ఆ నలుగురు ఎమ్మెల్యేలను ఆధారాలతోనే సస్పెండ్ చేశాం

సీఎం జగన్‌ను విభేదిస్తే ఓటమి తప్పదు

గతంలో ఎమ్మెల్యేలకు పట్టిన గతే వీరికి

చంద్రబాబు క్యారెక్టర్ లేని వ్యక్తి

వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి



అమరావతి, మార్చి 26 (మనం న్యూస్): ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ చేసిన నలుగురు ఎమ్మెల్యేలను పూర్తి ఆధారాలతోనే వైసీపీ పార్టీ నాయకత్వం సస్పెండ్ చేసిందని ఎంపీ మిథున్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం జగన్‌ను విభేదించిన వారికి ఓటమి తప్పదని, గతంలో 23 మంది ఎమ్మెల్యేలకు పట్టిన గతే వీళ్లకూ పడుతుందని ..మిగతా 2లో



## టాలెంట్ ఉన్న యువతకు ప్రాధాన్యం

### టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్

పుట్టపర్తి, మార్చి 26 (మనం న్యూస్): శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గంలో రెండురోజుల పాటు విజయవంతంగా సాగిన నారా లోకేశ్ యువగళం పాదయాత్ర ఆదివారం సాయంత్రం పెనుకొండ అసెంబ్లీ నియోజకవర్గంలోకి ..మిగతా 2లో

## ప్రయోగాల్లో తిరుగులేని శక్తిగా భారత్



భవిష్యత్‌లో ఇస్రో మరిన్ని విజయాలు సాధించాలి

భారత అంతరిక్ష చరిత్రలో ఇదొక మైలురాయి

ఇస్రో బృందాన్ని అభినందించిన సీఎం జగన్

వివరాలు 2

**మంచిమాట**

మన లక్ష్యాలు, ఆలోచనలు, విలువలు మరిచిపోయినప్పుడు మాత్రమే అపజయం పాలవుతారు.

**శుభోదయం**

# గాంధీ కుటుంబాన్ని బీజేపీ నిత్యం అవమానిస్తోంది

నెహ్రూ-గాంధీ కుటుంబ నేపథ్యాన్ని భరించలేని భాజపా : ప్రియాంక గాంధీ

రాహుల్ రాజకీయాల్లో లేకుండా చేయడమే వారి కుట్ర

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

ఢిల్లీలో కాంగ్రెస్ సత్యాగ్రహ దీక్ష

న్యూఢిల్లీ, మార్చి 26: గాంధీ కుటుంబాన్ని భారతీయ జనతా పార్టీ ఎన్నోసార్లు అవమానాలకు గురిచేసిందని కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ వాద్రా పేర్కొన్నారు. నెహ్రూ-గాంధీ కుటుంబ నేపథ్యాన్ని భరించలేని భాజపా.. 'అమరుడి కుమారుడు' అంటూ రాహుల్ను నిత్యం కించపరుస్తూనే ఉందన్నారు. రాహుల్ గాంధీపై అనర్హత వేటును వ్యతిరేకిస్తూ ఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద కాంగ్రెస్ నేతలు చేపట్టిన 'సత్యాగ్రహ దీక్ష'లో ప్రియాంక గాంధీ మాట్లాడారు. జాతీయ సమైక్యత కోసం వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసిన ఆ అమర ప్రధానమంత్రి ..మిగతా 2లో





## రాష్ట్రంలో ఇసుక.. మట్టి.. సిలికా గనుల దోపిడీ

### మోదీ సారథ్యంలో దేశంలో అవినీతి రహిత పాలన

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు

## బెలారస్‌లో అణ్వాయుధాల మోహరింపు

(మొదటిపేజీ తరువాయి)

రష్యాకు ఉద్రిక్తతలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో పలుసార్లు పుతిన్ అణ్వస్త్ర ప్రయోగంపై కీలక వ్యాఖ్యలు చేశారు. తాజా హెచ్చరిక కూడా అందులో భాగంగానే కనిపిస్తోంది. బెలారస్‌లో వ్యూహాత్మక అణ్వాయుధాలను దాచి పెట్టే యూనిట్ల నిర్మాణం జులై 1 నాటికి పూర్తవుతుందని పుతిన్ తెలిపారు. సంప్రదాయ ఆయుధాలు సహా అణ్వస్త్రాలను మోసుకెళ్లగలిగే సామర్థ్యం ఉన్న 'ఇస్కందర్' అనే స్వల్ప శ్రేణి క్షిపణి వ్యవస్థను ఇప్పటికే బెలారస్‌కు పంపించామని వెల్లడించారు. ఐరోపాలోని పలు దేశాల్లో నాటో కూటమి ఇప్పటికే అణ్వాయుధాలను మోహరించింది. దానికి వ్యతిరేకంగానే పుతిన్ తాజాగా ఈ చర్యలకు దిగుతున్నట్లు స్పష్టమవుతోంది. అణ్వస్త్రాలను నియంత్రించే అధికారాన్ని మాత్రం బెలారస్‌కు బదిలీ చేయబోమని పుతిన్ స్పష్టం చేశారు. అలాగే అణు నిరాయుధీకరణ నిబంధనలను కూడా ఉల్లంఘించబోమని తెలిపారు. దాదాపు ఏడాది క్రితం ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రారంభించిన తర్వాత రష్యా తీసుకున్న అతిముఖ్యమైన నిర్ణయాల్లో ఇదొకటి. బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో దీర్ఘకాల అభ్యర్థన మేరకే తాము అణ్వాయుధాలను ఆ దేశంలో ఉంచాలని నిర్ణయించుకున్నట్లు పుతిన్ తెలిపారు. ఉక్రెయిన్‌పై దాడికి బెలారస్‌ను స్థావరంగా వాడుకోవడానికి లుకషెంకో రష్యాకు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. ''మేం అసాధారణమైన నిర్ణయమేమీ తీసుకోలేదు. అమెరికా ఏళ్లుగా ఈ పని (ఐరోపాలో అణ్వస్త్రాల మోహరింపు) చేస్తోంది. వాళ్లు ఐరోపాలోని ఆరు విభిన్న నాటో దేశాల్లో అణు ఆయుధాలను ఉంచారు. మేం కూడా అలాగే చేయాలని నిర్ణయించుకున్నాం. అదీ అణునిరాయుధీకరణ ఒప్పందంలోని నిబంధనలను ఉల్లంఘించకుండానే. పాశ్చాత్య దేశాలు ఉక్రెయిన్ సంక్షోభాన్ని మరింత తీవ్రం చేస్తున్నాయి. అలాగే వివిధ దేశాలు, ప్రజల భవిష్యత్‌తో ఆడుకుంటున్నాయి'' అని పుతిన్ అన్నారు.

## దేశంలో కరోనా విజృంభణ..

న్యూఢిల్లీ, మార్చి 26: దేశంలో కరోనా కేసులు నెమ్మదిగా పెరుగుతున్నాయి. గత కొన్ని రోజుల నుంచి వెయ్యికి పైగా కేసులు నమోదు అవుతున్నాయి. కొన్నాళ్ల వరకు కేసుల సంఖ్య కేవలం వందల్లోనే ఉండేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారుతోంది. తాజాగా 5 నెలల గరిష్టానికి రోజువారీ కేసుల సంఖ్య పెరిగింది. గడిచిన 24 గంటల్లో 1,890 కొత్త కరోనా కేసులు నమోదు అయ్యాయి. మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల్లో ఒక్కొక్కరు, కేరళలో ముగ్గురు మరణించారు. చివరిసారిగా గతేడాది ఒకే రోజు 2,208 కేసులు నమోదు కాగా.. దాదాపుగా 149 రోజుల తర్వాత 1,890 కేసులు వెలుగులోకి వచ్చాయి. ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 9,433గా ఉంది. డైలీ పాజిటివిటీ రేట్ 1.56 శాతంగా నమోదు అయింది. వీక్లీ పాజిటివిటీ రేట్ 1.29 శాతంగా ఉంది. దేశంలో కరోనా ప్రారంభం అయినప్పటి నుంచి ఇప్పటి వరకు 4.47 కోట్లు(4,47,04,147)గా కేసులు నమోదు అయ్యాయి. వ్యాధి నుంచి కోలుకున్న వారి సంఖ్య 41,63,883కి చేరుకోగా, కేసు మరణాల రేటు 1.19 శాతంగా నమోదైంది. ప్రభుత్వం వ్యాక్సిన్ డ్రైవ్ ద్వారా 220.65 కోట్ల కోవిడ్ వ్యాక్సిన్లు అందించింది.

## అవయవదానానికి ముందుకు రావాలి..

(మొదటిపేజీ తరువాయి)

తీసుకోవాలని సూచించారు. 2013లో 5 వేలలోపు అవయవదానాలు చేయగా, 2022 నాటికి ఈ సంఖ్య 15 వేలకు పెరిగిందని ప్రధాని మోదీ తెలిపారు. ఇలా దేశంలో అవయవదానంపై అవగాహన పెరుగుతుండటం సంతృప్తికర విషయమని చెప్పారు. పుట్టిన 39 రోజులకే కన్నుమూసిన తమ కుమార్తె అవయవాలను దానం చేసిన అమత్‌సర్‌కు చెందిన దంపతులతో ఈ సందర్భంగా మాట్లాడారు. ఇలాంటి దాతలు జీవితం విలువను అర్థం చేసుకుంటారంటూ అభినందించారు. సౌరశక్తి వంటి 'క్లీన్ ఎనర్జీ' రంగంలో భారత్ పాత్ర పెరుగుతోందన్నారు. పగటిపూట అవసరాలకు కేవలం క్లీన్ ఎనర్జీని వినియోగించే దేశంలోనే మొదటి జిల్లాగా 'దియూ' నిలిచిందని చెప్పారు. త్రివిధ దళాలతో పాటు వివిధ రంగాల్లో నారీ శక్తి చాటుతోన్న సత్తాను ప్రధాని మోదీ కొనియాడారు. ఆసియాలో మొదటి మహిళా లోకో పైలట్‌గా గుర్తింపు పొందిన సురేఖ యాదవ్, ఆస్కార్ గెలుచుకున్న 'ది ఎలిఫెంట్ విస్పరర్స్' డాక్యుమెంటరీ నిర్మాత గునీత్ మోంగా, దర్శకురాలు కార్తికి గోంజాల్వేస్ తదితరుల ఉదాహరణలను ప్రస్తావించారు. వారణాసిలో 'కాశీ- తమిళ సంగమం' కార్యక్రమం ద్వారా.. రెండు ప్రాంతాల ప్రజల మధ్య పురాతన సంబంధాలను ఉత్సవంగా నిర్వహించినట్లు చెప్పారు. 'ఏక్ భారత్- శ్రేష్ఠ భారత్' స్ఫూర్తితో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వచ్చే నెలలో 100వ ఎపిసోడ్ నేపథ్యంలో.. ప్రజలు తమ ఆలోచనలను పంచుకోవాలని కోరారు.

## గ్యాస్ ధరల పరిమితిపై కేంద్రం పరిశీలన!

(మొదటిపేజీ తరువాయి)




రికార్డు స్థాయిలో పెరిగాయి. ఇదివరకే అందుబాటులో ఉన్న క్షేత్రాల నుంచి వెలికితీసిన గ్యాస్ ధర అయితే ఒక మిలియన్ బ్రిటిష్ థర్మల్ యూనిట్ (ఎంఎంబీటీయూ)కు 8.57 డాలర్లు (రూ.705), సముద్ర గర్భంలో కొత్తగా కనుగొన్న కష్టతరమైన క్షేత్రాల నుంచి తీసే గ్యాస్ అయితే 12.46 డాలర్లు (రూ.1,026)కు చేరింది. ఈ ధరలను వచ్చే నెల ఏప్రిల్ 1న సవరించాల్సి ఉంది. ప్రస్తుత ఫార్ములా ప్రకారం లెగసీ ఫీల్డ్‌ల నుంచి వెలికితీసే గ్యాస్ ధరలు ప్రతి ఎంఎంబీటీయూకు 10.7 డాలర్లు (రూ.881)కు పెరుగుతాయని, కష్టతరమైన ఫీల్డ్‌ల నుంచి వచ్చే గ్యాస్ ధరల్లో కూడా స్వల్ప పెరుగుదల ఉండొచ్చని భావిస్తున్నారు. సీఎన్జీ, వంట కోసం వినియోగించే పైప్డ్ గ్యాస్ రేట్లు ఇప్పటికే 70 శాతం పెరిగాయి. ఏప్రిల్ 1న సవరణ జరిగితే మరింత పెరిగే అవకాశం ఉంది. ఇటు వినియోగదారులు, అటు ఉత్పత్తిదారులు ఇద్దరి ప్రయోజనాలను సమతుల్యం చేస్తూ గ్యాస్ ధరల సవరణను పరిశీలించడానికి కిరిట్ పారిఖ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం గత సంవత్సరం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. మిగులు దేశాలలో గ్యాస్ ధరలను వాటి సహజవాయువు ధరను నిర్ణయించే ప్రస్తుత పద్ధతికి బదులుగా లెగసీ ఫీల్డ్‌ల నుంచి గ్యాస్ ఇండెక్సేషన్‌ను బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధరలలో 10 శాతానికి మార్చాలని కమిటీ సిఫార్సు చేసింది. ఒక ఎంఎంబీటీయూకు కనిష్ట ధర 4 డాలర్లు (రూ.329), గరిష్ట ధర 6.50 డాలర్లు (రూ.535) ఉండాలని పేర్కొంది. ప్రస్తుతం బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 75 డాలర్లు ఉంది. దాని ప్రకారం గ్యాస్ ధర ఎంఎంబీటీయూకు 7.5 డాలర్లు (రూ.617) ఉండాలి. కానీ పరిమితి అమలైతే గ్యాస్ ధర 6.5 డాలర్లు (రూ.535) మాత్రమే ఉంటుంది. కమిటీ సిఫార్సులపై మంత్రిత్వ శాఖల అంతర్గత సంప్రదింపులు ముగిశాయి. ఈ సిఫార్సులను కేబినెట్ పరిశీలనకు పంపినట్లు తెలిసింది. త్వరలోనే మంత్రివర్గం దీనిని పరిశీలించే అవకాశం ఉంది.

# క్రాస్ ఓటింగ్‌పై ఆధారాలుంటే చూపించాలి

(మొదటిపేజీ తరువాయి)

సజ్జల రామకృష్ణారెడ్డిపై ఆయన విమర్శలు చేశారు.

**సీఎంవో నుంచి ఫోన్లు వచ్చాయి..**

''ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచే ప్రశ్నిస్తూ వచ్చాను. ప్రశ్నించే గొంతుక అంటే ఏ రాజకీయ పార్టీ అయినా దాన్ని సద్విమర్శగా తీసుకుని మంచి చేసేందుకు ప్రయత్నం చేయాలి. కానీ అధికారంలోని పార్టీ ప్రశ్నించే గొంతుకను తొక్కేయడం, నలిపివేయడం చేస్తోంది. రాష్ట్రంలో, మా జిల్లాలో జరిగే దోపిడీ వ్యవస్థలపై ప్రశ్నించాను.. విమర్శించాను. అభివృద్ధి నిలిచిపోయిందని.. అరాచకకాలు జరుగుతున్నాయని చెప్పాను. ప్రాజెక్టులు, ఇతర నిర్మాణాలు జరగడంలేదని గత నాలుగు నెలలుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాను. అందుకే నన్ను పక్కన పెట్టి నా నియోజకవర్గంలో రాజ్యాంగేతర శక్తిని ఇన్‌చార్జ్‌గా పెట్టారు. నాకు సహకరించవద్దని జిల్లా కలెక్టర్, ఎస్పీలకు సీఎంవో నుంచి కూడా ఫోన్లు వచ్చాయి. ఆఖరికి నా భద్రతను కూడా తగ్గించారు.

**ఎమ్మెల్సీ ఎన్నికలను అడ్డుపెట్టుకుని..**

ప్రజాస్వామ్య విలువలు తెలియని వ్యక్తులతో నాలుగేళ్లు నడిచినందుకు బాధపడుతున్నాం. ఎమ్మెల్సీ ఎన్నికలను అడ్డుపెట్టుకుని ఈ విధంగా చేశారు. మీరేమైనా అనుకోండి.. మేం అనుకున్నదే చేస్తాం అన్నట్లుగా వారి వ్యవహారశైలి ఉంది. అటువంటి సలహాదారుల సలహాలతో నడిచే ప్రభుత్వం మనుగడ భవిష్యత్తులో ప్రశ్నార్థకం అవుతుంది. మేం అమ్ముడు పోయామంటూ కొందరు చేసిన ఆరోపణలను మీడియాలో చూశాం. మాపై విమర్శలు చేసిన ప్రభుత్వ సలహాదారు రూ.వేలకోట్లు ఎలా సంపాదించారో మేం చూశాం. ఆయనలాగే అందరూ ఉంటారని అనుకుంటున్నారు. రాజకీయ జీవితంలో ఇలాంటి నిందలు, ఆరోపణలు సహజం. మా గురించి తెలిసిన వారు వాటిని విశ్వసించరు. ఇలాంటి చిల్లర వ్యవహారాలకు మేం పాల్పడ్డామని భావిస్తే అది వాళ్ల ఖర్మే.

**రాజకీయ అహంకారపూరిత ధోరణితో..**

క్రాస్ ఓటింగ్‌ను నిర్ధారించడం సీక్రెట్ బ్యాలెట్‌లో సాధ్యం కాదు. అంత పటిష్ఠమైన చట్టం ఉంది. మనల్ని విమర్శించే వారిని బయటకు పంపడమెలా అని ఆలోచించి ఈ విధంగా సస్పెండ్ చేశారు. మా ప్రభుత్వంలో అంతా ఏకఛత్రాధిపత్యమే. పూర్వం చక్రవర్తులు, రాజుల పాలన తరహా జరుగుతోంది. భజనపరులే కావాలనుకునే మనస్తత్వం వారిది. రాజకీయ అహంకారపూరిత ధోరణితో ఉన్న వ్యవస్థలో మమ్మల్ని ఉంచుకోవడం వారికి ఇష్టం లేదు. ఇతర ముఖ్యమంత్రులు ప్రజాస్వామ్య విలువలతో పాటు పార్టీలోని వ్యక్తులను గౌరవించేవాళ్లు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. వచ్చే ఎన్నికల్లో నేనే పోటీ చేస్తా. నా కుటుంబసభ్యులు ఎవరు రాజకీయాల్లోకి వస్తారనేది అప్పటి పరిస్థితులను బట్టి ఉంటుంది'' అని ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు.

# ఉండవల్లి కాదు, ఊసరవెల్లి శ్రీదేవి..

(మొదటిపేజీ తరువాయి)

తాను వైసీపీకి ఓటు వేశానని నమ్మించేందుకు శ్రీదేవి నటించిందని మంత్రి పేర్కొన్నారు. ఊసరవెల్లులు అన్నీ కలిసి పెద్ద ఊసర వెల్లి దగ్గరకు చేరుతున్నాయని విమర్శించారు. ఉండవల్లి శ్రీదేవి పసుపు కండువా కప్పుకుని జనంలోకి వెళ్లినప్పుడు.. అసలు సంగతి తెలుస్తుందని చెప్పారు. నాలుగేళ్లుగా కనిపించని లోపాలు ఇప్పుడు ఎలా బయటకు వస్తున్నాయని ప్రశ్నించారు. శ్రీదేవి లాంటి నమ్మకద్రోహుల గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదన్నారు. ఓటుకు నోటు ఆఫర్ చేశారని స్వయంగా ఎమ్మెల్యే రాపాక చెప్పాక.. ఇక కొత్తగా చర్చలెందుకు అని ప్రశ్నించారు. ఇదే సమయంలో మంత్రి ఆదిమూలపు సురేష్ సైతం ఎమ్మెల్యే శ్రీదేవిపై ధ్వజమెత్తారు. వాపును చూసి చంద్రబాబు బలుపు అనుకుంటున్నారని.. ఎమ్మెల్యేల కొనుగోళ్లలో ఆయన తీరులో మార్పు లేదని ఆరోపించారు. సాధారణ ఎన్నికల్లో వైసీపీదే గెలుపని ధీమా వ్యక్తం చేశారు. జగన్ను వన్స్ మోర్ సీఎంగా ప్రజలు ఇప్పటికే ఫిక్స్ అయ్యారన్నారు. ఎమ్మెల్యే శ్రీదేవికి నాలుగేళ్ళ తర్వాత కులం గుర్తొచ్చిందా? అని ప్రశ్నించారు.

మరోవైపు.. సస్పెండ్ అయ్యాక మీడియా ముందుకొచ్చిన ఉండవల్లి శ్రీదేవి.. ఎమ్మెల్సీ ఎన్నికల తీరు, పార్టీ నేతల విమర్శలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. గత మూడు రోజులుగా వైసీపీ గుండాలు తనని వేధిస్తున్నారని, డాక్టర్ సుధాకర్ తరహాలోనే తనని కూడా చంపుతారన్న భయంతో తాను అజ్ఞాతంలో ఉన్నానని బాంబ్ పేల్చారు. తాను ఓటు వేసే టేబుల్ కింద ఎవరైనా కూర్చున్నారా? లేదా సీసీ కెమెరా పెట్టారా? అని ప్రశ్నించారు. ఇతర అసంతృప్తి ఎమ్మెల్యేలు కూడా ఉన్నారని, వాళ్ల మీద ఎందుకు అనుమానం పడట్లేదని నిలదీశారు. తనని పిచ్చి కుక్కలాగా నిందవేసి బయటకు పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైయస్సార్ తనయుడి పార్టీ అంటే విలువలతో ఉంటాయనుకున్నానని, కానీ పాలిటిక్స్‌లో ఎలాంటి విలువ లేని రాజకీయాలు ఉంటాయని తాను అనుకోలేదని పేర్కొన్నారు. అమరావతి రైతుల కోసం తాను ప్రాణం పోయేదాకా పోరాటం చేస్తానని ఉద్ఘాటించారు. ''అమరావతి మట్టిపై ప్రమాణం చేద్దాం.. నేను డబ్బులు తీసుకున్నానని నిరూపించండి'' అంటూ సవాల్ విసిరారు. తనని పిచ్చి కుక్కతో సమానంగా చూశారని, ఈరోజు నుంచి తాను ఇండిపెండెంట్ ఎమ్మెల్యేని అని చెప్పుకొచ్చారు. నిన్నటిదాకా తనతో ఉన్నవారే ఇప్పుడు తన ఆఫీస్పై దాడి చేశారని భావోద్వేగానికి గురయ్యారు. తనకు ప్రాణహాని ఉందని, తనకేం జరిగినా దానికి సజ్జల రామకృష్ణారెడ్డి బాధ్యత వహిస్తాడని చెప్పారు. తాను దళిత ఎమ్మెల్యేని అని, అందుకే పార్టీలో తనకు సరైన గుర్తింపు లేదన్నారు వెల్లడించారు.

## టీడీపీ నాకు రూ.10 కోట్లు ఆఫర్ చేసింది..

(మొదటిపేజీ తరువాయి)

రాపాక మాట్లాడుతూ.. ''మొదట నా ఓటు కోసం టీడీపీ నేతలు నా మిత్రుడు కేఎస్ఎన్ రాజుతో సంప్రదింపులు జరిపారు. టీడీపీకి ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేస్తే మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పారు. అసెంబ్లీ దగ్గర కూడా ఓ రాజుగారు నాతో బేరానికి వచ్చారు. అయితే.. నా దగ్గర డబ్బులు ఎక్కువగా ఉన్నాయని నేను ఈ ఆఫర్ని తిరస్కరించలేదు. సిగ్గు, శరం వదిలేసి ఉంటే నాకు ఆ రూ.10 కోట్లు వచ్చి ఉండేవి. కానీ.. ఒకసారి పరువుపోతే సమాజంలో తలెత్తుకుని తిరగలేం. జగన్ నాయకత్వాన్ని నమ్మాను కాబట్టి టీడీపీ ఆఫర్ని తిరస్కరించాను'' అంటూ చెప్పుకొచ్చారు. అనంతరం ఓ టీవీ ఛానెల్‌తో మాట్లాడుతూ.. తనతో టీడీపీ బేరాలు జరిపిన విషయాన్ని వైసీపీ ఎమ్మెల్యే సతీష్, మంత్రి వేణుగోపాల కృష్ణకు చెప్పానన్నారు. అయితే.. వారు పార్టీ అధిష్టానానికి చెప్పారో, లేదో తనకు తెలియదన్నారు. ఉండవల్లి శ్రీదేవి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి వైసీపీకి వ్యతిరేకంగా ఓటు వేస్తారని పార్టీకి ముందే తెలుసని పేర్కొన్నారు.

ఇదిలావుండగా.. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి పంచుమర్తి అనురాధ 23 ఓట్లతో విజయం సాధించిన విషయం తెలిసిందే. మొత్తం 7 స్థానాలకు ఎన్నికలు జరగ్గా.. 6 స్థానాల్లో వైసీపీ, ఒక స్థానంలో టీడీపీ విజయం సాధించింది. అయితే.. ఆ ఒక్క స్థానం కూడా తమకే వచ్చేదని, తమ ఎమ్మెల్యేలను చంద్రబాబు కొనుగోలు చేసి పంచుమర్తి అనురాధ గెలిచేలా చేశారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. అంతేకాదు.. అంతర్గత విచారణ జరిపి క్రాస్ ఓటింగ్కి పాల్పడిన నలుగురు ఎమ్మెల్యేలను సైతం వైసీపీ అధిష్టానం సస్పెండ్ చేసేసింది. ఇలాంటి తరుణంలో ఎమ్మెల్యే రాపాక తనకు టీడీపీ రూ.10 కోట్లు ఆఫర్ చేసిందని చెప్పడం.. ఏపీ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది.

## టాలెంట్ ఉన్న యువతకు ప్రాధాన్యం

(మొదటిపేజీ తరువాయి)

ప్రవేశించింది. పెనుకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పార్థసారధి, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, పార్టీ నాయకులు, కార్యకర్తలు లోకేశ్‌కు ఎదురేగి ఘనస్వాగతం పలికారు. కాగా, లోకేశ్ పాదయాత్రకు బయలుదేరే ముందు రామయ్యపేట విడిది కేంద్రం వద్ద భగవాన్ సత్యసాయిబాబా చిత్రపటానికి పూలు వేసి నమస్కరించారు. విద్య, విజ్ఞానం, వైద్యారోగ్యం, సేవా కార్యక్రమాలు చేపట్టిన భగవాన్ సత్యసాయి బాబా స్ఫూర్తితో ప్రజాసేవకి అంకితం అవుతానని ప్రతిజ్ఞ చేశారు. పాదయాత్రలో లోకేశ్ ను నేడు ఆటో కార్మికులు, మహిళలు కలసి తమ సమస్యలు చెప్పుకున్నారు. పగడాలపల్లి వద్ద భోజన విరామ స్థలంలో బీసీలు, యువకులతో లోకేశ్ సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. పుట్టపర్తి నియోకవర్గం రామయ్యపేట విడిది కేంద్రంలో ప్రైవేటు విద్యాసంస్థల మేనేజ్ మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు లోకేశ్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్న ప్రైవేట్ విద్యాసంస్థల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని తెలిపారు.

దీనిపై లోకేశ్ స్పందిస్తూ... జగన్ పాలనలో ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తనకు అవగాహన ఉందని తెలిపారు. 'జగన్ ప్రభుత్వం మిమ్మల్ని అనేక విధాలుగా వేధిస్తోందని తెలుసు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మీకు న్యాయం చేస్తాం. ఉన్నత విద్యావిధానాన్ని సంపూర్ణంగా ప్రక్షాళన చేస్తాం. విద్యార్థుల భవిష్యత్తు, రానున్న టెక్నాలజీ, ఉపాధి అవకాశాలకు అనుగుణంగా సిలబస్ ను మారుస్తాం. ఏ విద్యార్థీ డిగ్రీతో తమ చదువులు ఆపకుండా పీజీ చదువుకునేందుకు ప్రభుత్వం నుండి ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని అమలు చేస్తాం' అని భరోసా ఇచ్చారు.

# ఆ నలుగురు ఎమ్మెల్యేలను ఆధారాలతోనే సస్పెండ్ చేశాం

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. క్రాస్ ఓటింగ్ చేసిన వాళ్లకు సీట్లు లేవని సీఎం ముందే చెప్పారని గుర్తు చేశారు. చంద్రబాబు క్యారెక్టర్ లేని వ్యక్తి అని, అనైతికంగా ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ఎన్టీఆర్‌ని ఎలా దించేశారో అందరికీ తెలుసని పేర్కొన్నారు. సీటు ఇస్తేనే ఓటు వేస్తామని ఎమ్మెల్యేల చెప్పారని.. అయితే జగన్ నిజాయితీగా సీటు ఇవ్వలేనని చెప్పారని అన్నారు. ఒక ఎమ్మెల్సీ కంటే వ్యక్తిత్వమే ముఖ్యమని జగన్ అనుకున్నారని చెప్పారు. ఇదే సమయంలో.. చిత్తూరు జిల్లాలో పోటీ చేసే దమ్ము లోకేష్కు ఉందా? అంటూ ఎంపీ సవాల్ విసిరారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 175 సీట్లు కచ్చితంగా గెలవాలన్న లక్ష్యంతోనే పని చేస్తామని వెల్లడించారు. ఇదే సమయంలో ఎంపీ మోపీదేవి సైతం టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అనైతిక విధానాలతో చంద్రబాబు రాజకీయాలు చేస్తున్నారని, రాజకీయ వ్యవస్థను వ్యాపారంగా మార్చారని ఆరోపించారు. దొడ్డిదారిన గెలవడం, దొడ్డిదారిన అధికారంలోకి రావడం చంద్రబాబుకు అలవాటేనని ఎద్దేవా చేశారు. ఓవైపు సీఎం జగన్ నైతిక విలువలతో రాజకీయాలు చేస్తుంటే.. మరోవైపు చంద్రబాబు అనైతిక విధానాలతో రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మామకు వెన్నుపోటు పొడిచినప్పటి నుంచి ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల దాకా.. చంద్రబాబుది ఇదే పద్ధతని అన్నారు. వాపును చూసి చంద్రబాబు బలుపు అనుకుంటున్నారని చెప్పారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ వైసీపీ విజయఢంకా మోగిస్తుందని, 2024లో కూడా జగన్ మరోసారి ముఖ్యమంత్రి అవటం ఖాయమని ఎంపీ మోపిదేవి ధీమా వ్యక్తం చేశారు.

## రాష్ట్రంలో ఇసుక.. మట్టి.. సిలికా గనుల దోపిడీ

నెల్లూరు, మార్చి 26 (మనం న్యూస్): నెల్లూరు జిల్లాలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీపై అహంకారపూరిత ఆలోచనతో రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేశారు. ఇది ఎంత మాత్రం సమర్థనీయం కాదు. కాంగ్రెస్ పాలనలో దేశం దివాలా తీసింది. దేశంలో అవినీతి రహిత పాలనను మోదీ అందిస్తున్నారు. రాష్ట్రంలో ఇసుక.. మట్టి. సిలికా. గనుల దోపిడీ జరుగుతోంది. అధికారులతో కలిసి అధికార పార్టీ నేతలు దోచుకుంటున్నారు. కృష్ణ. గోదావరి తో పాటు నదుల్లో ఇసుకను యంత్రాల ద్వారా తవ్వుతున్నారు. ఈ విషయంలో మార్పు రాకపోతే రీచ్‌ల వద్దకు బిజెపి నేతలు వెళ్లి ఆందోళన చేస్తారు. క్రైస్తవ మతంలోకి మారిన దళితులకు రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం సరికాదు. కొన్ని చర్చిలకు విలువైన భూములను కట్టబెడుతున్నారు. రాష్ట్రాన్ని మతరాజ్యం చేయకుండా బీజేపీ పోరాటం చేస్తుందన్నారు సోము వీర్రాజు.

## తైవాన్ చైనాలో భాగమే.. హోండురాస్ ప్రకటన..!

వాషింగ్టన్: మధ్య అమెరికా దేశమైన హోండురాస్‌ద్వీపదేశం తైవాన్‌కు షాక్ ఇచ్చింది. చైనాతో దౌత్య సంబంధాలు పెట్టుకొని ఇప్పటికే తైవాన్తో దశాబ్దాలుగా ఉన్న బంధాన్ని తెంచుకొంది. తమ దేశంతో దౌత్యబంధం కొనసాగించేందుకు హోండురాస్ భారీ మొత్తం సొమ్మును డిమాండ్ చేసిందని తైవాన్ విదేశాంగమంత్రి ఆరోపించడం విశేషం. గత వారం హోండురాస్ విదేశాంగ మంత్రి చైనాలో పర్యటించన సమయంలోనే తైవాన్తో సంబంధాలు తెంచుకోనుందనే ప్రచారం జరిగింది. మరోవైపు హోండురాస్ అధ్యక్షురాలు షిమోరా కాస్ట్రో మాట్లాడుతూ తామ ప్రభుత్వం చైనాతో సంబంధాలను మొదలుపెట్టిందని ప్రకటించారు. చైనా విదేశాంగ మంత్రి క్విన్ జాంగ్, హోండురాస్ విదేశాంగ మంత్రి ఎడ్వర్డో ఎన్రిక్ రియాన దౌత్య గుర్తింపు డీ్ప బీజింగ్లో సంతకలు చేశారు. దీంతో 1940 ముందు నుంచి తైవాన్తో ఉన్న సంబంధాలకు ముగింపు పలికినట్లైంది. శనివారం రాత్రి హోండురాస్ విదేశాంగ మంత్రి మాట్లాడుతూ.. తాము పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనాను గుర్తిస్తున్నట్లు ప్రకటించారు. దీనిప్రకారం చైనానే చైనీస్ ప్రజలు, తైవాన్ ప్రజలకు అసలైన ప్రతినిధిగా అంగీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. తైవాన్ను చైనా నుంచి విడదీయలేని భాగంగా అంగీకరిస్తున్నట్లు తెలిపారు.

## మరో పావు శాతం వడ్డన తప్పదు..

(మొదటిపేజీ తరువాయి)

అభిప్రాయపడుతున్నారు. ఆర్బీఐ ద్వైమాసిక పరపతి విధాన సమీక్ష సమావేశాలు ఏప్రిల్ 3,5,6 తేదీల్లో జరగనున్నాయి. ఏప్రిల్ 6న గవర్నర్ శక్తికాంత దాస్ సమావేశ నిర్ణయాలను ప్రకటిస్తారు. రిటైల్ ద్రవ్యోల్బణం ఇంకా ఎగువ స్థాయిల్లోనే కొనసాగుతుండడంపై ఆర్బీఐ సమావేశంలో ప్రధానంగా చర్చించే అవకాశం ఉందని నిపుణులు తెలిపారు. అలాగే అమెరికా ఫెడరల్ రిజర్వు సహా బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ ఇటీవల వడ్డీరేట్లను పెంచిన అంశాన్నీ ఆర్బీఐ పరిగణనలోకి తీసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ రెండే ఆర్బీఐ నిర్ణయాలను ప్రభావితం చేసే అవకాశం ఉందన్నారు. భారీగా పెరిగిన ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2022 మే నుంచి వరుసగా వడ్డీరేట్లను పెంచుతూ వస్తోంది. రష్యా- ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణం భారీగా పెరిగిన విషయం తెలిసిందే. ఫిబ్రవరిలో జరిగిన చివరి ద్వైమాసిక సమీక్షలో ఆర్బీఐ రెపోరేటును 25 బేసిస్ పాయింట్లు పెంచి 6.50 శాతానికి చేర్చింది. 2022 నవంబరు, డిసెంబరులో ద్రవ్యోల్బణం ఆర్బీఐ లక్ష్యిత పరిధి అయిన 6 శాతానికి దిగువకు చేరింది. తిరిగి జనవరి, ఫిబ్రవరిలో వరుసగా 6.52 శాతం, 6.44 శాతంగా నమోదైంది.

## గాంధీ కుటుంబాన్ని బీజేపీ నిత్యం అవమానిస్తోంది

(మొదటిపేజీ తరువాయి)

కుమారుడు మాత్రం దేశాన్ని ఎన్నడూ అవమానపరచలేదని స్పష్టం చేశారు.

**సమయం ఆసన్నమైంది..**

'అమరుడి కుమారుడు, ద్రోహి, మీర్ జాఫర్ అంటూ నా సోదరుడిని ఎన్నో పేర్లతో పిలుస్తున్నారు. బీజేపీ మంత్రులు కూడా మా తల్లిని పార్లమెంటులో అవమానించారు. కొందరు నేతలు మా తల్లిని కించపరుస్తూ మాట్లాడారు. పార్లమెంటు సాక్షిగా ప్రధానమంత్రి మాట్లాడుతూ.. నెహ్రూ కుటుంబం పేరును వీళ్లెందుకు ఉపయోగించరంటూ ప్రశ్నించారు. ఇలా ఎన్నోరకాలుగా మమ్మల్ని అవమానపరిచిన వాళ్లపై మాత్రం ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. అయినా మేం మౌనంగానే ఉన్నాం. రాహుల్ గాంధీ వేసే ప్రశ్నలకు భయపడుతోన్న బీజేపీ.. సమాధానం చెప్పలేకే ఆయన్ను వేధిస్తోంది. దేశం కోసం నా కుటుంబం పోరాడింది.. ఈ భూమిలో నా కుటుంబ సభ్యుల రక్తం ఉంది. ఈ దేశ ప్రజాస్వామ్యం నా కుటుంబ రక్తంతో ముడిపడి ఉంది' అని బీజేపీ తీరుపై ప్రియాంక గాంధీ వాద్రా నిప్పులు చెరిగారు. ఇటువంటి అహంకారపూరిత ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమెత్తే సమయం ఆసన్నమైందన్నారు.

**రాజకీయాల్లో లేకుండా చేయాలని..**

'రాహుల్ గాంధీపై మోపిన తప్పుడు కేసులను దేశమంతా గమనిస్తోంది. ప్రజాస్వామ్యం, భావప్రకటన స్వేచ్ఛను కాపాడుకోవాలి. కర్ణాటకలో చేసిన వ్యాఖ్యలపై సూరత్‌లో కేసు నమోదు చేసి విచారణల పేరుతో రాహుల్‌ను వేధించారు. రాహుల్‌ను రాజకీయాల్లో లేకుండా చేయాలని భాజపా చూస్తోంది. ఆయన గొంతుకను మూగబోయేలా చేయాలన్నదే భాజపా కుట్ర. ఆయన ఎవ్వరికీ భయపడరు. శిరస్సు ఖండించినా తలవంచని అలవాటు రాహుల్ది. దేశాన్ని, స్వాతంత్ర్యాన్ని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడేందుకు ఎలాంటి త్యాగాలు చేయాల్సి వచ్చినా మేము చేస్తాం' అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. లోక్‌సభలో రాహుల్ గాంధీపై అనర్హత వేటును వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ ఒకరోజు 'సంకల్ప్ సత్యాగ్రహ'ను చేపట్టింది.

## చిన్నారి మృతికి కారణమైన నిందితుడికి 100 ఏళ్ల జైలు శిక్ష

వాషింగ్టన్: భారత సంతతికి చెందిన ఓ ఐదేళ్ల చిన్నారి మరణానికి కారణమైన యువకుడికి 100 ఏళ్ల జైలు శిక్ష పడింది. అమెరికా లూసియానాలో 2021లో జరిగిన ఈ కేసులో న్యాయస్థానం ఇటీవల తీర్పు వెలువరించింది. ఓ హోటల్ రూమ్‌లో ఆడుకుంటోన్న చిన్నారి తలకు బుల్లెట్ తగలడంతో ప్రమాదం చోటుచేసుకుంది. భారత్‌కు చెందిన విమల్-స్నేహాల్ పటేల్ దంపతులు లూసియానాలో ఓ హోటల్‌ను నిర్వహిస్తున్నారు. తమ చిన్నారి మాయ, మరో శిశువుతో కలిసి ఆ హోటల్ గ్రౌండ్‌ఫ్లోర్‌లో వారు నివాసముంటున్నారు. ఓ రోజు హోటల్ బయట పార్కింగ్‌లో చిన్న గొడవ జరిగింది. శ్రేవ్‌పోర్టుకు చెందిన జోసెఫ్ లీ స్మిత్ అనే యువకుడు మరో వ్యక్తితో అక్కడ తగాదా పడ్డాడు. ఈ సమయంలో తన దగ్గరున్న తుపాకితో ఎదుటి వ్యక్తి నుదుటిపై స్మిత్ దాడి చేశాడు. దీంతో చేతిలో ఉన్న ఆ తుపాకి పేలి.. హోటల్ రూంలో తల్లితో ఆడుకుంటున్న చిన్నారికి తగిలింది. వెంటనే మాయ పటేల్‌ను సమీప ఆస్పత్రికి తరలించారు. మూడు రోజులు ప్రాణాలతో పోరాడిన ఆ చిన్నారి చివరకు మార్చి 23, 2021న కన్నుమూసింది. ఈ కేసును విచారించిన అక్కడి జిల్లా న్యాయస్థానం.. చిన్నారి మృతికి కారణమైన స్మిత్‌కు 60 ఏళ్ల జైలు శిక్ష విధించింది. దీంతోపాటు విచారణను అడ్డుకున్నందుకు 20 ఏళ్లు, తీవ్ర నేరాలు పునరావృతం చేస్తున్నందుకు మరో 20 ఏళ్లు.. మొత్తంగా 100 ఏళ్లు జైల్లోనే గడపాలని ఆదేశించింది. పెరోల్ లేదా శిక్షలో తగ్గింపు వంటి ఎటువంటి అవకాశాలు లేకుండా శిక్ష అమలు చేయాలని తీర్పు వెలువరించింది.


# త్వరలో రిటర్న్ గిఫ్ట్ ఇస్తా

(మొదటిపేజీ తరువాయి)



అక్రమ మైనింగ్‌కు బినామీగా ఉండలేనందునే తనను పార్టీ నుంచి తప్పించారని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికలను బూచిగా చూపి తనను రోడ్డున పడేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. జగన్‌కు చెవులు మాత్రమే ఉంటాయని.. ఎవరు చెప్పినా వింటారన్నారు. పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ ఆయన కొట్టిన దెబ్బకు తన మైండ్ బ్లాక్ అయిందని శ్రీదేవి వ్యాఖ్యానించారు. సజ్జల రామకృష్ణారెడ్డితో ప్రాణహాని ఉందన్నారు. మహిళా ఎమ్మెల్యేకు కూడా రక్షణ లేని పరిస్థితులు ఏపీలో నెలకొన్నాయని చెప్పారు.

## ప్రయోగాల్లో తిరుగులేని శక్తిగా భారత్



అమరావతి, మార్చి 26 (మనం న్యూస్): ఎల్వీఎం3-ఎం3 రాకెట్ ప్రయోగం విజయవంతం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఇస్రో బృందానికి అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లో ఇస్రో మరిన్ని విజయాలు సాధించాలని సీఎం జగన్ ఆకాంక్షించారు. భారత అంతరిక్ష చరిత్రలో ఈ రోజు ఒక ముఖ్యమైన మైలురాయిగా ఎప్పటికీ గుర్తుండిపోతుంది అంటూ ట్వీట్ చేశారు. కాగా, ఎల్వీఎం3-ఎం3 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. అంతరిక్ష ప్రయోగాల్లో తిరుగులేని శక్తిగా భారత్ అవతరించింది. ఈ ప్రయోగం ద్వారా యూకేకు చెందిన నెట్వర్క్ యాక్సెస్ అసోసియేట్ లిమిటెడ్ కంపెనీ, భారత్‌కు చెందిన భారతి ఎంటర్‌ప్రైజెస్ సంయుక్తంగా వన్‌వెబ్ ఇండియా-2 పేరుతో రూపొందించిన 5,805 కిలోల బరువు కలిగిన 36 ఉపగ్రహాలను భూమికి 450 కిలోమీటర్ల ఎత్తులోని లియో ఆర్బిట్‌లో 87.4 డిగ్రీల వంపులో వృత్తాకార కక్ష్యలోకి ప్రవేశట్టారు. ప్రయోగాన్ని 19.7 నిమిషాల్లో పూర్తి చేశారు. నాలుగేసి ఉపగ్రహాల చొప్పున.. 9 విడతలుగా కక్ష్యలో ప్రవేశపెట్టారు. పూర్తి స్థాయి వాణిజ్యపరంగా న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్, డిపార్ట్మెంట్ ఆఫ్ స్పేస్ కలిసి వన్వెబ్ పేరుతో చేసిన రెండో ప్రయోగమిది.

## తిరుమల పాపవినాశనం పరిధిలో 16ఎర్రచందనం దుంగలు స్వాధీనం



తిరుమల, మార్చి 26, మనం న్యూస్: పాపవినాశం పరిధిలో 16ఎర్రచందనం దుంగలను టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్సు ఎస్పీ కే.చక్రవర్తి ఆదేశాల మేరకు డీఎస్పీ మురళీధర్ అధ్వర్యంలో ఆర్ఐ కే.సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ వినోద్ కుమార్ టీమ్ శనివారం తిరుమల రేంజ్ పాపవినాశం నుంచి కూంబింగ్ చేపట్టింది. తుంబురుతీర్థం నిషేధిత అటవీ ప్రాంతంలో కొందరు ఎర్రచందనం దుంగలను మోసుకుని వెళుతూ కనిపించారు. వీరిని గుర్తించి పైప్రాంతం నుంచి కిందికి దిగుతూ రావడాన్ని స్మగ్లర్లు గమనించారు. వెంటనే దుంగలు పడేసి పారి పోయారు. ఆ ప్రాంతంలో 16ఎర్రచందనం దుంగలు లభించాయి. పారిపోయిన వారి కోసం గాలింపు చేపట్టారు. దుంగలను స్వాధీనం చేసుకుని, తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేశారు. సీఐ బాలకృష్ణ దర్యాప్తు చేస్తున్నారు.

## తిరుపతిలో టీడీపీ నేతలకు ఘనంగా జన్మదిన వేడుకలు




తిరుపతి, మార్చి 26, మనం న్యూస్: తెలుగుదేశం రాష్ట్ర పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి వర్యులు కింజరాపు అచ్చెనాయుడు, పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి వర్యులు పెద్దలు శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ల జన్మదిన వేడుకలు తిరుపతి పట్టణంలోని పార్టీ కార్యాలయం నందు నాయకులు,కార్యకర్తలతో కలసి ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా తిరుపతి పార్లమెంటు పార్టి అధ్యక్షులు జి.నరసింహ యాదవ్ మాట్లాడుతూ పెద్దలు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కింజరాపు అచ్చెనాయుడు,పోలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి వర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిలకు తిరుపతి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ తరపున ఇద్దరకి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి అచ్చెనాయుడు పార్టీ కార్యక్రమాలను, రాష్ట్రంలో ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ పార్టీ నాయకులను ముందుండి నడిపిస్తున్నారు. అలాగే పెద్దలు పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గతంలో వ్యవసాయ శాఖ మాత్యులుగా పనిచేసి రాష్ట్రంలోని రైతులకు అన్ని విధాలుగా సహాయం చేసి ఆదుకున్నారు. ఇపుడు ఈ ప్రభుత్వం రైతులకు చేస్తున్న మోసాలను ఎండగడుతూ రైతుల తరపున అలుపెరుగని పోరాటం చేస్తున్నారు.నాటి నందమూరి తారకరామారావు మొదలుకొని, నేటి చంద్రబాబు నాయుడు వరకు పార్టీలో ని బిసిలకు పెద్దపీట వేస్తూ రాష్ట్ర అధ్యక్షపదవిని కింజరపు అచ్చెన్నాయుడుకి కేటాయించి బిసిలకు సముచితస్ధానమిచ్చి గౌరవించినఘనత తెలుగుదేశంపార్టీదే నని నరసింహ యాదవ్ అన్నారు. ఈవిధంగా ఉన్నతమైనపార్టీపదవులను వైసిపి పార్టీ బిసిలకుఇవ్వగలదా..?అని గొల్ల నరసింహయాదవ్ ప్రశ్నించారు.. వీరిద్దరికీ ఆ భగవంతుడు అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు అందించాలని,ఇటువంటి జన్మదిన వేడుకలను వీరు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నాం అన్నారు.ఈకార్యక్రమంలో వాణిజ్య విభాగం అధ్యక్షులు వేణుగోపాల్ నాయుడు, శింగంశెట్టిసుబ్బరామయ్య, కార్యాలయకార్యదర్శి చేజర్ల మనోహరాచారి, కరాటేచంద్ర, రాజయ్య, గంధంబాబు, శ్రీనివాసులు, శాంబోలు హరినాథ్, జ్ఞానేశ్వర్ నాయుడు (నాని) పురుషోత్తంరెడ్డి ,వంశీ, ఋషి శ్రీను, పురుషోత్తంరెడ్డి, తదితరులుపాల్గొన్నారు.

## వరదుని విగ్రహం తొలగింపులో విపక్షాలపై చిన్నచూపు ఎందుకో?

- అధికార పార్టీ నేతలపై బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆగ్రహం



శ్రీకాళహస్తి, మార్చి 26, మనం న్యూస్: శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి అనుబంధంగా శ్రీకాళహస్తిలో ఉన్న శ్రీ ప్రసన్న వరదరాజస్వామి ఆలయం పునర్నిర్మాణం కోసం మూల విరాట్టు తొలగించే సమయంలో విపక్ష పార్టీలకు చెందిన వారిని ఆహ్వానించక పోవడం బాధాకరమని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో మీడియాతో మాట్లాడారు. శ్రీకాళహస్తిలో ఎంతో ప్రసిద్ధి చెందిన వరదుని ఆలయంలో మూల విరాట్టు తొలగించే సమయంలో ఇలా విపక్ష సభ్యులకు కనీస సమాచారం ఇవ్వక పోవడం వెనుక ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. మూల విరాట్టు తొలగింపు సమయంలో కేవలం అధికార పార్టీ నేతలే అక్కడ ఉన్నట్లు తమకు సమాచారం ఉందన్నారు. మూల విరాట్టు కింద బగారు నాణేలు, లక్ష్మీ కాసులతో పాటు మరికొన్ని ఆభరణాలు లభ్యమైనట్లు పత్రికల్లో చూసి తాము తెలుసుకున్నామన్నారు. ఇక్కడ ఎంత మేరకు ఆభరణాలు లభ్యమయ్యాయో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి, ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పట్టణ ప్రజలకు తెలియచేయాల్సిన అవసరం ఉందన్నారు. మూలవిరాట్టు కింద లభ్యమైన బంగారును హైదరాబాదులో విక్రయించడానికి వీరు ప్రయత్నిస్తున్నట్లు తమకు సమాచారం వచ్చిందన్నారు. దేవుని సొమ్మును కాజేస్తే భవిష్యత్తులో వారికి తగిన శాస్తి జరుగుతుందన్నారు. ఇక ఆలయ నిర్మాణంలో వినియోగించిన రాళ్లను క్రమ పద్దతిలో భద్రపరచకుండా ఎక్కడ పడితే అక్కడ పడేస్తున్నారన్నారు. ఈ రాళ్లను క్రమ పద్ధతిలో వరుస సంఖ్యలు ఇచ్చి భద్ర పరచాలని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి డిమాండు చేశారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే మనిషికి సమాజంలో విలువ, గౌరవం

- విద్యతో పాటు మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించాలి
- భావి తరాలకు మనం అందించే ఆస్తి పిల్లలకు మనం అందించే చదివే
- విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యం:కలెక్టర్
- రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేసింది
- వడిత్య శంకర్ నాయక్



తిరుపతిటౌన్, మార్చి 26, మనం న్యూస్: విద్యతోనే మనిషికి సమాజంలో విలువ, గౌరవం లభిస్తుందని విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యమని జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక గిరిజన భవన్ నందు శ్రీ శంకర్ శాలిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్య శంకర్ నాయక్ ఏర్పాటు చేసిన గిరిజన సాంస్కృతిక జానపద ప్రదర్శన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తిరుపతి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు విద్యను ప్రోత్సహించే వివిధ అవగాహన కార్యక్రమాలు, ప్రతి సంవత్సరం జానపద కళల సంస్కృతి సాంప్రదాయాల ప్రోత్సాహకానికి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ఎంతగానో అభినందనీయమని అన్నారు. మానవ జీవితంలో విద్య అనేది ప్రముఖ పాత్ర పోషిస్తుందని, మనిషికి సమాజంలో గౌరవం విద్య వలన మాత్రమే వస్తుందని అందుకే బాలబాలికలు బాగా చదువుకోవాలని అన్నారు. భగవంతుడు అందరికీ ఒకేలాంటి మెదడు జ్ఞానం ప్రసాదించారని, కానీ మనం విద్య అభ్యసించి విజ్ఞానాన్ని సముపార్జించి ఉన్నత విలువలతో కూడిన జీవితాన్ని సాగించడానికి తమ వ్యక్తిగత జీవిత అభివృద్ధితో పాటు దేశ రాష్ట్ర సమాజ పురోగతిలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఎస్సీ ఎస్టీ బిసి గిరిజన తదితర అన్ని కులాల వర్గాల బాలబాలికలు విద్యార్థి దశలో విద్య పైన పూర్తి దృష్టి సారించి గొప్పగా ఎదగాలని ఆకాంక్షించారు. తాను అనంతపురం జిల్లా నుండి వచ్చానని ఆ జిల్లాలో నాగినాయక్ తాండ ఒక కుగ్రామం అయినప్పటికీ అందులోని ప్రతి కుటుంబం నుండి గొప్ప గొప్ప ఉద్యోగాలు పొంది ఉన్నత పదవులలో అధికారులుగా ఉన్నారని తెలుపుతూ విద్య అనేది ఏ ఒక్కరి సొంతం కాదని మనం శ్రద్ధగా చదివి ఉన్నత స్థానాలు చేరుకోవాలనే ఆకాంక్షతో పట్టుదలతోనే ఇది సాధ్యం అని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఒక గొప్ప విద్యావేత్త, భారత రాజ్యాంగ రూపకర్త అని మనకు ప్రసాదించిన ప్రాథమిక హక్కులు, ఆదర్శ సూత్రాలు అనేకం ఆయన విద్య జ్ఞానంతో నే సాధ్యమయ్యాయని గుర్తు చేశారు. విద్య తోనే మనకు హక్కుల కొరకు పోరాడే సామర్థ్యం ఉంటుందని పోరాడి హక్కులు సాధించుకోవాలి అని సూచించారు. సమ సమాజ స్థాపనకు మన మూలాలను మనం కాపాడుకోవాలని, చదువుతో పాటు మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించేలా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. మనిషి పుట్టుక చావు సహజమే కానీ, మనం పుట్టినందుకు జాతికి ఏదైనా మంచి చేయగలిగితే మనం చిరస్థాయిగా అందరి మనసులలో చిరంజీవిగా ఉండిపోతామని ఆ విధమైన ఆలోచనా సరళితో ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలనే లక్ష్యంతో పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహార విలువలతో కూడిన జగనన్న గోరుముద్ద, వైఎస్సార్ సంపూర్ణ పోషణ, విద్యా దీవెన వసతి దీవెన, నాడు నేడు వంటి అనేక కార్యక్రమాలతో బాలల విద్యా ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి విద్యావ్యవస్థ ను కోట్ల రూపాయలు వెచ్చించి బలోపేతం చేసి ప్రతి పిల్లవాడికి విద్యను అందుబాటులో తెచ్చిన నేపథ్యంలో విద్యార్థులు అందరూ బాగా చదువుకోవాలని కోరారు.

ఎస్టీ కమిషన్ మెంబర్ వడిత్య శంకర్ నాయక్ మాట్లాడుతూ 2015లో శంకర్ శాలిని ఫౌండేషన్ స్థాపించి గిరిజనులకు విద్య, నాగరికత జీవనశైలి నేర్పించడం కొరకు అనేక కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి భావి తరాలకు మనం అందించే ఆస్తి పిల్లలకు మనం అందించే చదివే అని నమ్మినవాడని, అందుకే కులమతాలకు అతీతంగా విద్యా వ్యవస్థను పటిష్టపరిచి నాడు నేడు ద్వారా పాఠశాలల కళాశాలల మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేయడం తదితర కార్యక్రమాలు అమలు చేసి విద్యకు పెద్దపీట వేశారని అన్నారు. ప్రసంగాల అనంతరం కలెక్టర్ మరియు ఎస్టీ కమిషన్ సభ్యులు జానపద సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి ప్రదర్శనలలో పాల్గొన్న వారికి కలెక్టర్ గారి చేతుల మీదుగా బహుమతులు అందజేసారు. అనంతరం కలెక్టర్ వారిని శంకర్ నాయక్ దంపతులు శాలువాతో సత్కరించి మోమెంటో అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ మరియు సాధికార అధికారి చెన్నయ్య, వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికార అధికారి భాస్కర్ రెడ్డి, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాలకొండయ్య, విద్యార్థిని విద్యార్థులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అక్క చెల్లెమ్మల ఆర్థికాభివృద్ధికి కంకణబద్ధులం







- ఎమ్మెల్యే భూమన

తిరుపతి కార్పొరేషన్, మార్చి 26, మనం న్యూస్: రాష్ట్రంలోని ప్రతి అక్క చెల్లెమ్మలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని జీవకోనలో వై.ఎస్.ఆర్. ఆసరా మూడవ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం ఆదివారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అనుపమ అంజలి, కార్పొరేటర్లు పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ మీ అందరి ఆదరాభిమానాలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాడు పాదయాత్రలో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తున్నారన్నారు. ప్రతి అక్క చెల్లెమ్మ ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఈ వై.ఎస్.ఆర్. ఆసరా పథకం ఎంతో ఉపయోగపడుతోందన్నారు. రెండు విడతలుగా ఈ ఆసరా చెక్కులు అందించామని, నేడు మూడవ విడత ఇస్తున్నామన్నారు. మన తిరుపతిలో 126 కోట్ల రూపాయలను 3227 సంఘాలకు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వచ్చిన తరువాత అక్క చెల్లెమ్మలకు ఇంటి పట్టాలు ఇచ్చి ఇళ్ళు



కట్టిస్తున్నాడని, తిరుపతి లోని 25వేల మంది పేదలకు ఇంటి పట్టాలు ఇచ్చి ఇండ్లు కట్టిస్తున్నారన్నారు. జగనన్న అనేక పథకాల ద్వారా 3 లక్షల 32 వేల కోట్ల రూపాయలు నేరుగా మీ ఖాతాల్లో జమ చేశారని, సంక్షేమ పథకాలను చక్కగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రికి మనం అందరం అండగా నిలవాలన్నారు. మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ పాదయాత్రలో మహిళల కష్టాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళా సంఘాల వడ్డీ మాఫీ చేశారన్నారు. అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి ఎన్ని కష్టాలు ఎదురైనా సకాలంలో అమలు చేస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డి దేనన్నారు. ఇది మహిళా పక్షపాతి ప్రభుత్వం అన్నారు. కమిషనర్ అనుపమ అంజలి మాట్లాడుతూ మహిళా సంఘాలకు రుణ మాఫీ చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదేనన్నారు. ఒక్క తిరుపతిలోని 3227 సంఘాలకు 126 కోట్ల రూపాయలు మాఫీ చేయడం జరిగిందన్నారు. తద్వారా 28763 మంది లబ్ది పొందారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొటేశ్వరమ్మ, ఆధం రాధారెడ్డి, బోకం అనిల్ కుమార్, శంకర్ నారాయణ, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, మెప్మా అధికారిని కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## బోయ/వాల్మీకులను గుర్తించిన సీఎం జగన్‌కు ధన్యవాదములు

- మదనపల్లెలో మహర్షి వాల్మీకి విగ్రహానికి పూజలు
- సీఎం జగన్, మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం
- కృతజ్ఞతలు తెలుపుతూ వాల్మీకిబోయల సంబరాలు



మదనపల్లె, మార్చి 26, మనం న్యూస్: గత ఏడున్నర దశాబ్ధకాలంగా వాల్మీకిబోయలు ఎదురు చూస్తున్న ఎస్టీ రిజర్వేష్న ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం జగన్మోహన్రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మదనపల్లె నియోజకవర్గం వాల్మీకిసంఘం నాయకులు దొడ్డిపల్లి ఆనంద్, బోయవీధి రాధకృష్ణ, పాకాల హరి, కట్టుబావి చలపతి, పెదరాయుడు నరసింహులు, బసినికొండ చలపతి, శివరాజ్, వెంకటస్వామిల ఆధ్వర్యంలో రామసముద్రం, నిమ్మనపల్లె, మదనపల్లి మండలాలు, మదనపల్లె పట్టణానికి చెందిన వాల్మీకిసంఘం కులపెద్దలు మహర్షి వాల్మీకి విగ్రహానికి పూజలు నిర్వ హించారు. అనంతరం సీఎం జగన్, మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్రెడ్డిల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బాణాసంచా పేలుస్తూ అధికసంఖ్యలో వాల్మీకిబోయలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కులపెద్దలు దొడ్డిపల్లి ఆనంద్, బోయవీధి రాధకృష్ణ, పాకాల హరి, కట్టుబావి చలపతి, పెద రాయుడు నరసింహులు, బసినికొండ చలపతి, శివరాజ్, వెంకటస్వామిలు మీడియాతో మాట్లాడారు. 2019 పాదయాత్రలో వాల్మీకిబోయల స్థితిగతులను గుర్తించి.. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న సీఎం జగన్కు వాల్మీకిబోయలు అండగా ఉంటారని, పార్లమెంట్లో ఆమోదం తెలిపేందుకు కూడా సీఎం జగన్, ఎంపీ మిథున్రెడ్డిలు సహకరించి న్యాయం చేస్తే.. జీవితాంతం జగన్కు తోడుగా ఉంటామని పేర్కొన్నారు. వాల్మీకిబోయల స్థితిగతులపై ఏకసభ్య కమీషన్ శ్యామూల్ ఆనంద్ కుమార్ బృందంచే.. పూర్తిస్థాయిలో అధ్యయనం చేయించి.. నివేదికలపై కేబినెట్ ఆమోదం, అసెంబ్లీలో తీర్మానం చేసి చట్టబద్ధత చేయడం అభినందనీయం అన్నారు. నాటి మద్రాస్ రాష్ట్రం నుంచీ నేటి వరకు తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలలో అనుబంధువులుగా ఉంటున్న బోయ వాల్మీకులను గిరిజనులుగా అర్హులే.. అంటూ ఏపీ ఏకసభ్య కమీషన్ శ్యామూక్ ఆనంద్ కుమార్ ఇచ్చిన నివేదికలపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి సిఫారసు చేసిన సీఎం జగనోమ్హన్ రెడ్డి, సహకరించిన రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతూ.. ఆదివారం సంబరాలు జరు పుకున్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకిసంఘం నాయకులు బసప్ప, గంగిరెడ్డి, శంకర, సూరి, కార్తీక్, రాము, కనుగొండ శ్రీనివాసులు, బసినికొండ చలపతి, వెంకటస్వామి, శివరాజ్, గణేష్, కృష్ణ, వెంకటేష్, మోహన, రమణ, హరి, అధికసంఖ్యలో వాల్మీకిబోయ కులపెద్దలు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు రామాయణం

- ఆదివారం ప్రత్యేక తరగతి నిర్వహణలో ప్రదర్శన




బి .ఎన్ .కండిగ, మార్చి 26, మనం న్యూస్: ఏప్రిల్ 3 నుండి జరగనున్న పదవతరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి సన్నద్ధతలో భాగంగా పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ మెరుగైన ఫలితాల సాధన కోసం కృషి చేస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు రమణయ్య అన్నారు.అందులో భాగంగా ఆదివారం మండలంలోని స్థానిక కల్లివెట్టు ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులు యువశ్రీ మురళి ప్రత్యేక తరగతి నిర్వహించి తెలుగు సబ్జెక్టు ఉపవాచకంకు సంబంధించి రామాయణం చిత్రాన్ని పాఠశాలలోని టీ.విలో చూపిస్తూ చిత్రంలో పాత్రలను వివరించారు.ఈ సందర్భంగా వారిని వివరణ కోరగా.. పబ్లిక్ పరీక్షలలో సంఘటనా క్రమం, పాత్ర స్వభావం, వ్యాసరూప ప్రశ్నలతో పాటు 20 మార్కులు ఈ రామాయణం నుండి ప్రశ్నలు అడుగుతారని, ఇప్పటికే రామాయణం బోధించడం జరిగిందని అయితే ఒక సారి విద్యార్థులు చిత్రాన్ని ప్రత్యక్షంగా కథనాత్మక రూపంలో చూస్తే విద్యార్థులకు ఉపయుక్తంగా గుర్తుంటుందని తెలిపారు.

## వినాయకుని సన్నిధిలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి

కాణిపాకం, మార్చి 26, మనం న్యూస్: శ్రీ స్వామివారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్ , స్వామి వారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసిన దేవస్థానం ఈవో వెంకటేశు, ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి భీమారావు, చిత్తూరు ఆర్డీవో రేణుక, ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, సీ.ఐ శ్రీనివాసులు రెడ్డి, ఐరాల ఎమ్మార్వో, సూపరెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



### సీపీఎం జన చైతన్య యాత్రలు జిల్లాలో
## జయప్రదం చేసిన అందరికీ ధన్యవాదాలు



ఖమ్మం, మార్చి 26 (మనం న్యూస్): కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జన చైతన్య యాత్రలు ఈనెల 17 తేదీ నుండి హన్మకొండలో ప్రారంభమయ్యాయి. జన చైతన్య యాత్రలు ఖమ్మం జిల్లాలో మార్చి 21 న ఏన్కూరు మండలంలోకి ప్రవేశించి, 25వ తేదీ నేలకొండపల్లి వరకు ఐదు రోజుల పాటు 13 సెంటర్లో బహిరంగ సభలు జరిగాయి. భారీగా ప్రజలు హాజరు అయ్యారు. జిల్లాలో 350 కిలోమీటర్లు వరకు సాగినది. జన చైతన్య బస్సు యాత్ర జిల్లాలో విజయవంతంగా జరిగిందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తన ప్రకటనలో తెలిపారు. ఈ యాత్ర జిల్లాలో చాలా ఉత్సాహభరితంగా జరిగిందని, సభలకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారని తెలిపారు. సిపిఐ, బిఆర్ఎస్, కాంగ్రెస్, టిడిపి తదితరపార్టీలు, ఇతర ప్రజా సంఘాల నాయకులు సంఘీభావంగా యాత్ర లో పాల్గొన్నారు. జిల్లాకు చెందిన అనేకమంది ప్రజా ప్రతినిధులు కూడా సంఘీభావంగా పాల్గొని జనచైతన్య యాత్రలను జయప్రదం చేశారు. జన చైతన్య యాత్రలో పాల్గొన్న ఇతర పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులకు, నాయకులకు ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తన ప్రకటనలో ఆయన తెలిపారు.

# అర్ధరాత్రి రెవిన్యూ అధికారుల దాష్టీకం..

- కురవంక కాలువపై నిర్మిస్తున్న కల్వర్టు కూల్చివేత
- ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన సర్పంచ్

చలపతి,రియల్టర్లు పూర్ణ, నారాయణ రెడ్డిలు



మదనపల్లి, మార్చి 26, మనం న్యూస్ ప్రతినిధి: మదనపల్లి రూరల్ మండలంలో అర్ధరాత్రి వేల రెవెన్యూ అధికారులు దాష్టికం సృష్టించారు. ప్రజల సౌకర్యార్థం నిర్మిస్తున్న కల్వర్టును నిర్దాక్షిణ్యంగా కూల్చివేశారు. ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉండే ఈ కల్వర్టును శనివారం అర్ధరాత్రి కూల్చివేయడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధికి అండగా నిలవాల్సిన అధికారులు కల్వర్టును కూల్చివేసి అభివృద్ధిని అడ్డుకున్నారు. వివరాల్లోకెళితే... మదనపల్లి రూరల్ మండలం, కురవ ంకలో గల కాలువపై వంతెన నిర్మించాలని దశాబ్దాలుగా స్థానిక ప్రజలు అధికారులు,ప్రజాప్రతినిధులకు ఏ కరువు పెట్టుకున్నారు. అయితే కల్వర్టు నిర్మాణానికి నిధుల కొరత ఉందంటూ కాలయాపన చేయసాగారు. ఈ నేపథ్యంలో స్థానిక సర్పంచ్ పసుపులేటి చలపతికి కల్వర్టు నిర్మించాలని పెద్ద ఎత్తున ప్రజలు విన్నవించారు. అయితే పంచాయతీలో అరాకొరా నిధులు ఉండటంతో దాతల సాయంతో కల్వర్టును నిర్మిస్తామని సర్పంచ్ ప్రజలకు హామీ ఇచ్చారు. ఇటీవల ఈ ప్రాంతంలో రియల్టర్ లు పూర్ణ,నారాయణ రెడ్డి లు వెంచర్ వేయడంతో ప్రజల సౌకర్యార్థం కాలువపై కల్వర్టును నిర్మించాలని సర్పంచ్ వారిని అభ్యర్థించారు. సర్పంచ్ అభ్యర్థన మేరకు రియాల్టర్లు వారం రోజుల క్రితం కల్వర్టు నిర్మాణ పనులు చేపట్టారు. దీంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కల్వర్టు నిర్మాణ పనులు పూర్తయితే స్థానిక సర్పంచ్ కు మంచి మంచి పేరు వస్తుందన్న ఉద్దేశంతో కొందరి పోద్బలంతో రెవెన్యూ అధికారులు శనివారం అర్ధరాత్రి నిర్మాణంలో ఉన్న కల్వర్టును కూల్చివేశారు. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ చలపతి, ప్రజలు సంఘటనా స్థలానికి చేరుకుని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటన వెనుక కొంతమంది ప్రజాప్రతినిధుల పాత్ర ఉన్నట్లు వారు అనుమానం వ్యక్తం చేశారు. అర్ధరాత్రి అక్రమంగా కల్వర్టు కూల్చివేత పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడమే కాక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించినట్లు వారు తెలిపారు. సుమారు 2 లక్షల రూపాయల వ్యయంతో కల్వర్టు నిర్మాణ పనులు పూర్తయ్యే సమయంలో జెసిబిలితో అర్ధరాత్రి వేళ కూల్చివేయడంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. రామిరెడ్డిగారిపల్లి రోడ్డు, సిద్ధమ్మ లేఅవుట్, కురవంక ప్రజలకు ఈ రోడ్డు వల్ల ఎంతో సౌకర్యం కలగనున్నది.అభివృద్ధికి అండగా నిలవాల్సిన అధికారులు అర్ధరాత్రి వేళ నిర్మాణ దశలో ఉన్న కల్వర్టును కూల్చివేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. ఈ విషయమై ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు స్పందించాలని సర్పంచ్ విన్నవించారు.





## వైభవంగా శ్రీ చైతన్య వార్షికోత్సవం



రేణిగుంట, మార్చి 26, మనం న్యూస్: రేణిగుంట మండల కేంద్రం నందు శ్రీ చైతన్య స్కూల్ లో శనివారం రాత్రి ఆరో వార్షికోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ముఖ్య అతిథులు ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ రాజకిషోర్, రేణిగుంట డిఎస్పి రామచంద్ర, తిరుపతి పద్మావతి యూనివర్సిటీ రజిని జ్యోతి జ్యోతి వెలిగించి కార్యక్రమాలను ప్రారంభించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్క ృతిక కార్యక్రమాలు కన్నుల పండువ చేశాయి.పురాణ ఆధ్యాత్మికత ఉట్టిపడేలా హనుమాన్, వానర సైన్యం నృత్యం అద్భుతంగా అందర్నీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఎయిర్పోర్ట్ డైరెక్టర్ రాజ కిషోర్, డీఎస్పీ రామచంద్ర మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష సాధన కోసం ఇష్టపడి శ్రమించాలన్నారు. తద్వారా మంచి ఫలితాలు వస్తాయన్నారు. కార్యక్రమంలో శ్రీ చైతన్య అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీనివాసులు, ఏజీఎం సురేష్, పాఠశాల ప్రిన్సిపాల్ హంసవేణి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దంపతులపై దాడి



మదనపల్లె క్రైమ్, మార్చి 26, మనం న్యూస్: గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు దంపతులపై దాడి చేశారు. బాధితుల కథనం మేరకు... వాల్మీకిపురం మండలం నగరిమడుగు పంచాయతీ చిన్నారంపల్లెకు చెందిన రమణయ్య (50), రమాదేవి (45) లు వ్యవసాయం చేస్తుండేవారు. ఈ నేపథ్యంలో గ్రామంలో ఇటీవల గంగజాతర జరిగింది. అయితే జాతరకు డబ్బులు ఖర్చు పెట్టిన విషయమై శనివారం రాత్రి పెద్దమనుషుల మధ్య గొడవ జరిగింది. ఇదిలావుండగా ఆదివారం రమణయ్య కుమారుడు నాగరాజ గ్రామసమీపంలోని ఓ చెరువులో చేపలు పడుతుండగా అదే ఊరికి చెందిన రఘు, శీనాలు గొడవ పెట్టుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడంతో ఘర్షణకు దారి తీసింది. కాగా కుమారుడికి అడ్డువెళ్లిన దంపతులపై రఘు, శీనా. అన్నయ్య, వెంకట్రమణ, లక్ష్మీదేవిలు కత్రుతో దాడి చేశారు. గాయపడిన బాధితులను 108 వాహనంలో మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు.

## ఈతకెళ్లి కానరాని లోకాలకు

మదనపల్లె, మార్చి 26, మనం న్యూస్ క్రైమ్: స్నేహితులతో కలసి సరదాగా ఈతకెళ్లిన ఓ బాలుడు ప్రమాదవశాత్తు నీటమునిగి మృతిచెందాడు. ఈ విషాదకర సంఘటన ఆదివారం మదనపల్లెలో చోటు చేసుకుంది. పట్టణంలోని కృష్ణా నగర్ కు చెందిన నిమ్మా మహేష్ కుమారుడు ఎన్. పండు (13) స్థానిక జడ్పీ హైస్కూల్లో ఏడోతరగతి చదువుతున్నాడు. ఈనేపథ్యంలో ఆదివారం పాఠశాలకు నెలవు కావడంతో స్నేహితులతో కలసి ఈత నేర్చుకునేందుకు మదనపల్లె మండలం కోళ్లబైలు పంచాయతీ మామిడిగుంపులవారిపల్లె సమీపంలోని ఓ చెరువు వద్దకు వెళ్లాడు. తొలుత స్నేహితులు చెరువులోకి దిగి ఈత ఆడుతుండగా పండు నీటిలోకి దిగి నేర్చుకుంటున్నాడు. అయితే బాలుడు ఒక్కసారిగా నీటిలో మునిగిపోవడంతో ఈత ఆడుతున్న స్నేహితులు గట్టుకు చేరుకున్నారు. కాపాడాలని గట్టిగా కేకలు వేయడంతో స్థానికులు కనుగొని చెరువు వద్దకు పరుగులు తీశారు. వెంటనే బాలుడి కుటుంబీకులకు సమాచారం అందించి చెరువులోకి దిగి గాలించడం మొదలుపెట్టారు. చాలాసేపు



గాలించి పండు మృతదేహాన్ని బయటకు తీశారు. అప్పటికే చెరువు వద్దకు చేరుకున్న బాలుడి కుటుంబ సభ్యులు బోరున విలపించారు. కాగా మహేష్ కు ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఒక్కగానొక కుమారుడి మృతితో బాధిత కుటుంబంలో విషాదం అలుముకుంది. సమాచారం అందుకున్న తాలూకా పోలీసులు చెరువు వద్దకు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి ఘటనపై ఆరా తీశారు. ఉపాధి పనుల్లో భాగంగా చెరువులో జేసీబీతో గోతులు తీయడంతో, లోతు ఎక్కువై బాలుడు మృతిచెందినట్లు స్థానికులు చెప్పారు. అనంతరం మృతదేహాన్ని జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ సీఐ సత్యనారాయణ చెప్పారు.

## బోయ వాల్మీకి కులాలను ఎస్సీ జాబితాలో చేరుస్తూనందున

చంద్రగిరి, మార్చి 26, మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ శాసనసభలో బోయ, వాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో చేరుస్తూ ప్రవేశపెట్టిన బిల్లుకు వ్యతిరేకంగా ఆదివారం చంద్రగిరి లో స్థానిక టవర్ క్లాక్ కూడలిలో యానాది సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరమాల గోపి ఆధ్వర్యంలో యానాది సంఘ నాయకులు





డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. అనంతరం బోయ, వాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో చేరుస్తున్నందున నిరసనలు చేశారు. ఈ సందర్భంగా పరమాల గోపి మాట్లాడుతూ శాసనసభలో రెండు కులాలను ఎస్టీ జాబితాలో ప్రవేశపెట్టిన బిల్లును వెంటనే ఉపసంహరి ంచాలని ఆయన అన్నారు, రాష్ట్రంలో లక్షల జనాభా గల గిరిజనులు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడి ఉన్నారని, ఇలాంటి సందర్భాలలో గిరిజనులకు అన్యాయం జరిగాలా జీవో నెంబర్ 52ను తీసుకురావడం దారుణం, బాధాకరమన్నారు. వైకాపా ప్రభుత్వం శాసనమండలిలో బిల్లును వెంటనే ఉపసంహరించకపోతే గిరిజనుల ఆగ్రహానికి గురిగాక తప్పదని ఆయన వైకాపా ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పారాల పరమేశం, అంబేద్కర్ ఆశయ పోరాట సమితి అధ్యక్షులు బాదురు ఎల్లయ్య, నకులయ్య, రిటైర్డ్ ఆర్డీవో సరస్వతమ్మ, పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు

## బహిరంగ వాహనాలు వేలం



రామసముద్రం ,మార్చి 26, మనం న్యూస్: వాహనాలు బహిరంగ వేలం. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు మదనపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ వారి పర్యవేక్షణలో రామసముద్రం పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం ఉదయం 10 గంటలకు ఎస్సై రవీంద్రబాబు ఆధ్వర్యంలో 21 ద్విచక్ర వాహనాలు, 1 నాలుగు చక్రాల వాహనము,1 మూడు చక్రాల వాహనలకు బహిరంగ వేలం పాట నిర్వహించబడును. కావున సదరు వేలం పాట పాడుటకు ఆసక్తి కలవారు గవర్నమెంట్ వారు నిర్ణయించిన ధరలో సగం డబ్బులు చెల్లించి వేలం పాట పాడుకోవాల్సిందిగా ఎస్సైరవీంద్ర బాబు తెలియచేసారు. మరియు బహిరంగ వేలంలో వాహనమును పాడుకున్న వ్యక్తి జీఎస్టీ చెల్లించవలెనని ఎస్సై తెలియచేసారు.

## జాతీయ సేవా పథకంలో శుభ్రత... పరిశుభ్రత



చంద్రగిరి, మార్చి 26, మనం న్యూస్: మండల పరిధిలోని మామండూరు గ్రామంలో ప్రభుత్వ పాలిటెక్నిక్, చంద్రగిరి విద్యార్థులు నిర్వహిస్తున్న ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా రెండవ రోజు శనివారం 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్థానిక పాఠశాల, పంచాయతీ కార్యాలయం, గ్రంథాలయం మరియు దేవాలయ పరిసరాలలో విస్తృతంగా పిచ్చ మొక్కలు, ముళ్ళకంపలను తొలగించి పారిశుద్ధ్యన్ని మెరుగు చేశారు. మూడవరోజు ఆదివారం ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరాన్ని ఎస్.వి.యు రీజియన్ ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్. పద్మనాభం గారు తనిఖీ చేసి విద్యార్థులు నిర్వహించిన సేవా కార్యక్రమాలను పరిశీలించి సంతోషం వ్యక్తపరిచారు. అనంతరం మహిళలు మరియు శిశు అభివృద్ధిపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసి మహిళలు, పిల్లల ప్రాముఖ్యతను తెలియజేసే ప్లేకా ర్డులతో గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్. సుభాష్ చంద్రబోస్, ఎస్వీ యూని వర్సిటీ ఎన్.ఎస్.ఎస్ స్టాఫ్ దామోదరం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆ అభ్యర్థుల జాబితా సిద్ధం చేసిన సిట్..




హైదరాబాద్, మార్చి 26 (మనం న్యూస్): టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్ కేసులో సిట్ దర్యాప్తు కొనసాగుతోంది. గ్రూప్–1 పరీక్షలో 100 మార్కులకు పైగా వచ్చిన వారి జాబితాను సిట్ అధికారులు సిద్ధం చేశారు. టీఎస్పీఎస్సీ బోర్డు నుంచి అభ్యర్థుల సమాచారం సేకరించిన అధికారులు.. సిట్ కార్యాలయానికి రావాలని వారికి సూచించారు. ఆయా అభ్యర్థులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. విచారణకు వచ్చిన అభ్యర్థుల నుంచి 15 అంశాలపై వివరాలను సేకరిస్తున్నారు.బయోడేటా ఆధారంగా ఎంతవరకు చదివారు? ప్రస్తుతం ఎక్కడ ఉద్యోగాలు చేస్తున్నారు? తదితర అంశాలను సిట్ అధికారులు రికార్డ్ చేస్తున్నారు. ఇప్పటి వరకు ఎన్ని పోటీ పరీక్షలు రాశారు? ఎన్ని మార్కులు వచ్చాయనేదానిపై వివరాలు సేకరిస్తున్నారు. గతంలో టీఎస్పీఎస్సీ పరీక్షలు రాసి ఉంటే వాటి సమాచారం కూడా తీసుకుంటున్నారు. సమాచారం అనంతరం తిరిగి సంప్రదిస్తామని అభ్యర్థులకు సిట్ అధికారులు సూచిస్తున్నారు.

## తెలంగాణలో మార్పు తీసుకువచ్చే వరకు పోరాటం

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్, మార్చి 26 (మనం న్యూస్): టీఎస్పీఎస్సీ ప్రశ్నపత్రాలు లీకేజీ అవ్వడంతో నిరుద్యోగులు ఆవేదనకు గురవుతున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. పేపర్ లీకేజీ దుర్మార్గమని మండిపడ్డారు. ఈ వ్యవహారం వెనుక పెద్దల హస్తం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది కాబట్టి దీనిపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. టీఎస్పీఎస్సీ ముట్టడిలో అరెస్టయి.. జైలుకు వెళ్లిన భాజపా యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు భాను ప్రకాశ్తో పాటు మరికొంతమంది నాయకులను కిషన్ రెడ్డి చంచల్గూడ జైలుకెళ్లి పరామర్శించారు. ప్రశ్నపత్రం లీకేజీ అంశంపై పోరాడితే యువ మోర్చా నాయకులపై కేసులు పెట్టడం దారుణమని మండిపడ్డారు. నిరసన తెలిపిన నాయకులపై అక్రమ కేసులు పెట్టి జైల్లో వేశారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం తన అసమర్థతను అంగీకరించకుండా కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోందని కిషన్రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో కుటుంబ, అవినీతి, మాఫియా పాలన పోవాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. తెలంగాణలో మార్పు తీసుకువచ్చే వరకు పోరాటం కొనసాగిస్తామని కిషన్రెడ్డి స్పష్టం చేశారు.

## తెలంగాణను వీడని వర్షాల ముప్పు..

### -మరో 2 రోజులు దంచుడే

### -3 జిల్లాలకు ఎల్లో అలర్ట్




హైదరాబాద్, మార్చి 26 (మనం న్యూస్): తెలంగాణను ఇంకా వానల ముప్పు వీడలేదు. మరో 2 రోజుల పాటు వర్షాలు పడే ఛాన్స్ ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఖమ్మం, ఉమ్మడి వరంగల్, నల్గొండ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇక రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. ఆదివారం జల్లులు పడవచ్చని, సోమవారం మాత్రం ఉరుములు మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. గంటకు 30–40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. పలు ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశం ఉందని.. వర్షం పడుతున్న సమయంలో ప్రజలెవరూ చెట్ల కింద ఉంచవద్దని సూచించింది. ఇక రైతులు పంటలను జాగ్రత్త చేసుకోవాలని పేర్కొంది. ఉపరితల ద్రోణి ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో అకాల వర్షాలు హడలెత్తిస్తున్నాయి. ఆకాశం నుంచి ఆగకుండా వడగండ్లు కుస్తున్నాయి. చాలా జిల్లాల్లో వడగళ్ల వాన కురవగామరి కొన్ని జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం పడింది. పలు చోట్ల చేతికొచ్చిన పంట తడిసి ముద్దైంది. వేరుశనగ, మొక్కజొన్న, మిర్చి పంట తడిసిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అకాల వర్షాలకు మొక్కజొన్న పంట నష్టం జరిగింది.. మొక్కజొన్న పంట వందల ఎకరాల్లో నేలమట్టం కావడం..అటు కల్లాల్లో ఉం చిన మిర్చి పంట తడిసిపోయిదంటూ రైతులు కన్నీళ్లు పెట్టుకున్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మంచిర్యాల జిల్లా చెన్నూర్, నిర్మల్ జిల్లా కుంటాల , బైంసా, ఆదిలాబాద్ జిల్లా బోథ్, ఇచ్చోడ, తలమడుగు, తాంసిలో మొక్కజొన్న, మిర్చి పంటలు నాశనమ య్యాయి. కరీంనగర్ జిల్లావీణవంక మండలంలో వడగళ్ళవానకి తీవ్ర నష్టం వాటిల్లింది.

## నమ్మకం లేదన్నా నోటీసులు ఇచ్చారు..

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

### నేడు సిట్ ముందుకు లీగల్ టీం



హైదరాబాద్, మార్చి 26 (మనం న్యూస్): పేపర్ లిక్ కేసులో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్కు సిట్ రెండు సార్లు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. మొదటి ఇచ్చిన సిట్ నోటీసులు తనకు రాలేదని, సిట్ నోటీసులు ఇచ్చిన సంగతి మీడియా కథనాల ద్వారా తెలిసిందని చెప్పడంతో.. నిన్న సిట్ మరోసారి నోటీసులు ఇచ్చింది.ఇవాళ ఉదయం 11 గంటలకు హాజరు కావాలని తెలిపారు. అయితే సిట్ నోటీసులకు బండిసంజయ్ స్పందించారు. ఉదయం 11 గంటలకు సిట్ ఆఫిస్ కు బండి సంజయ్ లీగల్ టీం వెళ్లింది. దీంతో సంజయ్ లీగల్ టీంతో సిట్ విచారిస్తుంది. వారినుంచి ఎటువంటి ఆధారాలు బయటకు వస్తాయనే దానిపై సిట్ విచారణ కొనసాగుతుంది.సిట్ నోటీస్లకు బండి సంజయ్ రిప్లై ఇచ్చారు. నాకు సిట్ మీద నమ్మకం లేదని చెప్పుకొచ్చారు. పార్లమెంట్ సమావేశాలు బిజీగా ఉన్నాను అని ఇప్పటికే తెలిపానని అన్నారు. అయినా కూడా మళ్ళీ నోటీస్లు ఇచ్చారని మండిపడ్డారు. మీ పరిస్థితిని అర్థం చేసుకోగలనని అన్నారు. ఆ బాధ్యత గల మంత్రి ఇద్దరు మాత్రమే ఉన్నారు అని అన్నారు. లీక్లో చాలా మంది ఉన్నారని సిట్ హెడ్గా మీకు తెలుసని సంచలన వ్యాఖ్యలు చేశారు. స్కాం ను తక్కువ చేసి చూపెట్టే ప్రయత్నం మొదటి నుండి జరుగుతుందని ఆరోపించారు. రాజకీయాలను పక్కన పెట్టి మీ ఆత్మ సాక్షితో ఆలోచించండని సంజయ్ పేర్కొన్నారు. ఈ స్కాంతో ఎన్నో లక్షల మంది మనో వేదనకు గురవుతున్నారని తెలిపారు. ఒక గ్రామం నుండి ఎక్కువ మంది గ్రూప్ వన్ కి సెలెక్ట్ అయ్యారని సమాచారం నాకు వచ్చిందని, దాన్ని ప్రజల ముందు పెట్టానని అన్నారు. ప్రజా ప్రతినిధిగా వివిధ మార్గాల నుండి సమాచారం వస్తుందని తెలిపారు. ఈ సమయంలో పూర్తి వివరాలను బహిర్గతం చేయడం భావ్యం కాదని అనుకుంటున్నానని అన్నారు. అసలు విషయం పై విచారణ జరపకుండా సిట్ నాకు నోటీస్ లు ఇవ్వడానికి ప్రాధాన్యత ఇచ్చారని ఎద్దేవ చేశారు. పార్లమెంట్ సమావేశాలు నేపథ్యంలో నేను హాజరు కావడం లేదని బండి సంజయ్ స్పష్టంచేశారు. ఈనేపథ్యంలో బండి సంజయ్ బదులు లీగల్ టీం హాజరవుతుందని వెల్లడించారు. అయితే బండి సంజయ్ లీగల్ టీం, సిట్ కు ఎలాంటి ఆధా రాలు సమర్పించనుంది, ఏం చెప్పనుంది అనేదానిపై ఉత్కంఠత నెలకొంది.

# రైతుల తుపాన్ రాబోతోంది..

-దీన్ని ఎవరూ ఆపలేరు

-ఏక్ ఝలక్ దో... ఒక్క ఛాన్స్ ఇవ్వండి...

-మహారాష్ట్రను అభివృద్ధి చేసి చూపిస్తాం

-అనేక ఉద్యమాల జన్మభూమి మహారాష్ట్ర

-ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తాం

-దళిత జాతి వజ్రం పుట్టిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

-ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు

-లోహ సభ గ్రాండ్ సక్సెస్



నిజామాబాద్, మార్చి 26 (మనం ప్రతినిధి): దేశంలో త్వరలో రైతుల తుపాన్ రాబోతోందని, దాన్నెవరూ ఆపలేరని బీఆర్ఎస్ అధ్యక్షుడు, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. తెలంగాణలో రైతు బంధు, 24 గంటల కరెంట్ అందిస్తున్నామని, రైతు బీమా ఇస్తూ.. పూర్తిగా పంటను కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. 'అబ్కీ బార్ కిసాన్ సర్కార్' నినాదంతో మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా లోహాలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ బహిరంగ సభలో కేసీఆర్ మాట్లాడారు. తెలంగాణ తరహా అభివృద్ధి ఫడ్నవీస్ చేస్తే మళ్లీ మహారాష్ట్ర రానని ప్రకటించారు. అలాంటి పథకాలు అమలు చేయనంత వరకు వస్తూనే ఉంటానని చెప్పారు. ఈ సందర్భంగా ఎన్సీపీ మాజీ ఎమ్మెల్యే శంకర్రావు దోండే సహా పలువు మరాఠా నేతలను గులాబీ కండువా కప్పి కేసీఆర్ బీఆర్ఎస్లోకి ఆహ్వానించారు.మహారాష్ట్రలో బిఆర్ఎస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో ఒక ఛాన్స్ ఇవ్వండి... ఏక్ ఝలక్ ఇవ్వండి.. మహారాష్ట్ర కు అభివృద్ధి చేసి చూపిస్తామని బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్నారు. ఆదివారం మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా లోహ పట్టణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ గతంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పరంగా చాలా వెనుకబడి ఉండేదని బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక రైతులకు ఉచిత కరెంటు, దళిత సోదరులకు దళిత బంధు, వ్యవసాయ రైతన్నలకు ఎకరానికి పదివేల రూపాయలు, ఆడపడుచుల పెళ్లికి షాదీ ముబారక్ ,కళ్యాణ్ లక్ష్మి తో పాటు అనేక సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. అబ్ కి బార్ కిసాన్ సర్కార్ అనే నినాదంతో బిఆర్ ఎస్ పార్టీ ప్రజల ముందుకు వచ్చిందని ఆయన అన్నారు. గత ఫిబ్రవరి మాసంలో నాందేడ్ లో జరిగిన సభకు విశేష స్పందన లభించడం ద్వారా నాందేడ్ ప్రజలకు రుణపడి ఉంటానని, ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. నేను మహారాష్ట్ర లోక్ సభ ఏర్పాటు చేస్తే నీకు ఇక్కడ ఏం పని అని మాజీ ముఖ్యమంత్రి ప్రశ్నించడం జరిగింది. దీనికి సమాధానం ఇస్తూ తెలంగాణ రాష్ట్రంలో నేను ఏ విధంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నాను అదేవిధంగా మహారాష్ట్రలోని రైతులకు, ప్రజలకు రైతుబంధు , దళిత బంధు సంక్షేమ పథకాలు అందిస్తే నేను మహారాష్ట్ర రావడం మానేస్తానని ఆయన ఘాటుగా సమాధానం ఇచ్చినట్టు సూచించారు.రైతులు, కూలీలు, ప్రజలు ఐక్యంగా ఉండి వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ప్రతి గ్రామ ఎన్నికల్లో విజయాన్ని అందించి గులాబీమయం అయ్యేందుకు ప్రజలు ఆలోచన చేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్వాతంత్రము వచ్చి 72 సంవత్సరాలు అయినప్పటికీ 54 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారం ఉంటే బిజెపి పార్టీ తొమ్మిది సంవత్సరాలు అధికారంలో ఉండి మహారాష్ట్ర ప్రజలకు ఏం చేసిందని ఆయన ప్రశ్నించారు. ఇన్ని సంవత్సరాలలో రాజకీయ నాయకులు మారుతున్నారే తప్ప మహారాష్ట్ర ప్రజల బ్రతుకులు మాత్రం మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంవత్సరాలు తరబడి ధర్నాలు నిరసనలు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ఏ ఒక్క రాజకీయ నాయకునికి ప్రజల పట్ల జాలి లేదని ఆయన ఆరోపించారు. మహారాష్ట్రలో త్వరలో రైతుల విప్లవం వస్తుంది... రైతుల అధికారం కొనసాగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర గడ్డ చత్రపతి శివాజీ మహారాజ్, మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే, దళిత జాతి వజ్రం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, వంటి మహనీయుల జన్మభూమి మా రాష్ట్రాన్ని ఆయన కొనియాడ్డారు.

**మహారాష్ట్రలో సాగునీరు**

సమృద్ధిగా, సాగునీటి వనరులు, కృష్ణా గోదావరి వంటి నదులు మహారాష్ట్రకు అనుకొని ఉన్నప్పటికీ ఇక్కడ రైతులకు పంట సాగుకు ఉచితంగా కరెంటు ఎందుకు ఇవ్వకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.మన కండ్ల ముందే నీరంతా సముద్రంలో కలిసిపోతుంటే కొందరు నాయకులు మైకులు పట్టుకొని గట్టిగా అరుస్తూ కన్ను తిరిగి పడిపోయే విధంగా అరుస్తుంటారని, దానికి ఆ గట్టిగా అరిచే బదులు ప్రజల సమస్యలపై దృష్టి సారించి అభివృద్ధి ఎందుకు చేస్తలేరని ఆయన ప్రశ్నించారు. మహారాష్ట్రలో అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీకి వచ్చే స్థానిక ఎన్నికల్లో భారీ విజయాన్ని అందిస్తే ప్రతి గ్రామాలు అభివృద్ధి పథంలో గులాబీమయం అవుతు ందని ఆయన అన్నారు. నేను చెప్పే మాటలు నిజమా..? అబద్ధమా ...? అని మీ ఇంటికి వెళ్లి సభకు వచ్చిన ప్రతి ఒక్కరు ఆత్మసాక్షిగా ఆలోచన చేస్తే కచ్చితంగా విజయం రైతుదే అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో సంపదకు కొదవలేదు.... సంపాదించే వనరులు పుష్కలంగా ఉన్నాయి.... సాగు యోగ్యమైన భూమి. తాగునీరు అన్నిచోట్ల అందుబాటులోకి లేదు.. 125 సంవత్సరాలు ఉచిత కరెంటు ఇచ్చే సామర్థ్యం మన దగ్గర ఉంది. కానీ అధికార పార్టీ నాయకుల మంచు మాత్రం వారి సంపాదన పైన ఉందని ఆయన ఆరోపించారు. ఇప్పుడే ఈ సభకు విమానం దిగిన తర్వాత వాహనంలో సభకు వస్తుండగా విమానాశ్రయం అధికారులు కేసీఆర్ సార్.... ''తుమారా టైం 5 బాజేతక్ హి హై '' ఉస్ కే బాద్ విమానాశ్రయం బంద్ హోజతా జాతా... అంటే ఈ బిజెపి పాలన లో వ్యవస్థ ఈ రకంగా మారింది.. భారతదేశ అభివృద్ధి చెంది ముందుకు వెళ్తుందా...?.. వెనుక వెళ్తుందా...?.. ఇక ప్రజలే వారికి బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. కెసిఆర్ సాబ్ ఆప్ నాందేడ్ కోహి సభారత్తే క్యా సోలాపూర్ కు భి ఆఖే సబారకో హమ్ ఆప్కో దిల్ జాన్ సే స్వాగత్ కరిగే... అని ఆహ్వానం పలకడం జరుగుతుందని కేసీఆర్ అన్నారు. కచ్చితంగా భారతదేశ ంలో పుట్టిన బిడ్డ కాబట్టి.. వెళ్లే హక్కు నాకు ఉందని ఆయన అన్నారు. కచ్చితంగా వచ్చి తీరుతానని ఆయన సోలాపూర్ ప్రజలకు స్పష్టం చేశారు. అంతకు ముందు లోహ బహిరంగ సభకు భారీ సంఖ్యలో రైతులు,జనాలతో కిక్కిరించిపోయింది. అడుగడుగునా అప్ కీ బార్ కిసాన్ సర్కార్... అంటూ నినాదాలతో మార్మోగిపోయింది.. ఎటు చూసినా గులాబీ రంగుల మాయం కనిపించింది.... ఎంతో ఆసక్తితో మహారాష్ట్ర రైతులు,ప్రజలు స్వచ్ఛందంగా వేల సంఖ్యలో సభకు హాజరై గ్రాండ్ సక్సెస్ చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని కేసీఆర్ అన్నారు. అంతకుముందు ఈ బహిరంగ సభలో భారీ సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలోకి వివిధ పార్టీలకు సంబంధి ంచిన మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు. సర్పంచులు జడ్పిటిసిలు ఎంపిటిసిలు డైరెక్టర్లు కార్పొరేటర్లు పెద్ద సంఖ్యలు చేరినందుకు వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు.

# బీజేపీ అంటే.. బ్రిటీష్ జనతా పార్టీ

-రాహుల్ గాంధీని చూస్తే వారికి భయం

-అదానీపై విచారణ జరగాలంటే మోదీ కెందుకు భయం?

-బీజేపీ నేతలపై కేసుల్లేవా.. వారికి శిక్షలేవి?

-పార్టీ ఆదేశిస్తే అందరం రాజీనామా చేస్తాం

-టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి





హైదరాబాద్, మార్చి 26 (మనం న్యూస్): రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దును వ్యతిరేకిస్తూ 'సంకల్ప్ సత్యాగ్రహ' పేరుతో కాంగ్రెస్ దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టింది. ఇందులో భాగంగా ఇవాళ హైదరాబాద్ గాంధీభవన్‌లోనూ తెలంగాణ కాంగ్రెస్ నేతలు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ అంటే.. బ్రిటీష్ జనతా పార్టీ అంటూ విమర్శలు గుప్పించారు. బ్రిటీష్ విధానాలనే బీజేపీ అమలు చేస్తుందని, బీజేపీని ఈ రోజు నుంచి బ్రిటీష్ జనతా పార్టీగా పిలుద్దామని ఆయన అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ లేకుంటే హైదరాబాద్‌కి స్వతంత్రం వచ్చేది కాదని అమిత్ షా అంటున్నాడన్నారు. వల్లభాయ్ పటేల్‌కి మీ పార్టీకి సంబంధం ఏంటని ఆయన ప్రశ్నించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ కాంగ్రెస్ నాయకుడని, ఆర్ఎస్ఎస్‌ని నిషేధించింది కూడా సర్దార్ వల్లభాయ్ పటేలే అని ఆయన వ్యాఖ్యానించారు. గాంధీభవన్ కి పునాది వేసింది కూడా వల్లభాయ్ పటేలే అని, అదానీ కంపెనీ కూడా ఈస్ట్ ఇండియా కంపెనీ లెక్క సూరత్ నుంచే మొదలైందన్నారు.బ్రిటీష్ తెచ్చిన ఈస్ట్ ఇండియా కంపెనీ లెక్క బీజేపీ కూడా అదానీ కంపెనీలతో దేశ సంపదను కొల్లగొడుతుందన్నారు. రాహుల్ గాంధీ మాట్లాడింది కర్ణాటకలో గుజరాత్‌లో కేస్ ఎలా వేస్తారు..? అని ఆయన ప్రశ్నించారు. అదానీ దోపిడీపై పార్లమెంటులో మోదీని రాహుల్ కడిగేశారని, రాహుల్ గాంధీని చూడాలంటే మోడీకి భయం పట్టుకుందన్నారు. అదానీ కంపెనీలో 23 వేల కోట్ల పెట్టుబడులు పెట్టింది ఎవరో తేలాలి? అని ఆయన డిమాండ్ చేశారు. అదానీ దొంగతనం చేశారంటే మోదీ ఎందుకు భయపడుతు న్నాడని, అదానీపై ఈడీ విచారణ జరగాలంటే మోదీ ఎందుకు మౌనంగా ఉంటున్నారన్నారు. ఫిబ్రవరి 7న రాహుల్ గాంధీ మాట్లాడితే.. 16న హైకోర్టులో స్టే తెచ్చుకున్న కేసును ఓపెన్ చేశారన్నారు. ఫిబ్రవరి 27న కిందికోర్టులో కేసు విచారణ మొదలుపెట్టారని, మార్చి 23న రాహుల్ గాంధీకి శిక్ష వేశారన్నారు. కోర్టు రాహుల్ గాంధీకి 30 రోజులు గడువు ఇచ్చిందని, కానీ తెల్లారగానే పార్లమెంటులో రాహుల్ గాంధీని అనర్హత వేటు వేశారన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ అంటే ఒక ఇంజన్ అదానీ రెండో ఇంజన్ ప్రధాని అంటూ ఆయన విమర్శలు గుప్పించారు. అదానీ ఇంజన్ రిపేరుకు రాగానే ప్రధాని ఇంజన్ పాడైపోయిందని ఆయన ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ పప్పు అని చెప్పిన బీజేపీకి ఇప్పుడు నిప్పులా కనపడుతున్నాడని, అందుకే నిప్పును అడ్డు తొలగించుకోవాలని మోదీ కుట్ర చేశాడని ఆయన ఆరోపించారు.

**పార్టీ ఆదేశిస్తే అందరం రాజీనామా చేస్తాం..**


కాంగ్రెస్ పార్టీ, అగ్రనేత రాహుల్ గాంధీపై భాజపా ఎన్ని కుట్రలు చేసినా ప్రజల తరపున చేసే పోరాటం ఆగదని ఆ పార్టీ నేతలు చెప్పారు. రాహుల్ గొంతును అణచివేసి కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయాలని భాజపా, మోదీ చూస్తున్నారని.. అలాంటి కుట్రలను తిప్పి కొడతామని కాంగ్రెస్ నేతలు చెప్పారు. రాహుల్‌గాంధీపై అనర్హత వేటును నిరసిస్తూ చేపట్టాల్సిన ఆందోళనపై కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు. కాంగ్రెస్ ఎంపీలు రాజీనామా చేయాలనే అంశంపై చర్చ జరుగుతోందని.. ఈ విషయంలో ఏఐసీసీ నిర్ణయం ప్రకారం నడుచుకుంటామన్నారు. పార్టీ ఆదేశిస్తే అందరం రాజీనామా చేస్తామని చెప్పారు.

# సొంత గూటికి డీఎస్...



- టీపీసీసీ అధ్యక్షుడి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

- కండువా కప్పి ఆహ్వానించిన రేవంత్ రెడ్డి



నిజామాబాద్, మార్చి 26 (మనం ప్రతినిధి): నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తొలి మేయర్ ధర్మపురి సంజయ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని తిరిగే సొంత గూటికి చేరారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు మాజీ పిసిసి అధ్యక్షుడు, మాజీ రాజ్యసభ సభ్యులు ధర్మపురి శ్రీనివాస్ పెద్ద కుమారుడు సంజయ్ సొంతగూటికి చేరెందుకు అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గాంధీభవన్లో పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో మాజీ మేయర్ సంజయ్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. రాజీవ్ గాంధీ పై అనర్హత వెటు వేసిన నైపథ్యంలో గాంధీభవన్ లో నిరసన దీక్ష సమయంలోనే హైదరాబాద్ లో సాదాసీదాగా ఈ కార్యక్రమం జరిగింది. సంజయ్ తో పాటు ధర్మపురి శ్రీనివాస్ కూడా కాంగ్రెస్ పార్టీలో చేర్చారని ప్రచారాన్ని ఆయన ఖండిస్తూ ఒక లేఖ రాయడం జరిగింది.తండ్రి రాజకీయా వారసుడిగా రాజకీయాలలో ప్రవేశించిన సంజయ్ తనకు తానుగా సొంత ప్లాట్ఫారం కోసం తండ్రి బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ నేతలతో టచ్ లోకి వెళ్లి అందరికీ ఒకేసారి షాక్ ఇచ్చారు. 2021 లో రేవంత్ రెడ్డికి పీసీసీ పగ్గాలు అప్పజెప్పంగానే తాను పార్టీలో షేర్చానని సంకేతాలను ఇచ్చారు. కానీ నిజామాబాద్ కు చెందిన ఒకరిద్దరు నేతలు అడ్డు పుల్లలు వేయడంతో సంజయ్ కాంగ్రెస్ పార్టీలో చేరడం ఆలస్యమైంది. ఈ నెలలో నిజామాబాద్ జిల్లాలో రేవంత్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా సంజయ్ పార్టీలో చేర్చారని ప్రచారం జరిగినప్పటికీ ధర్మపురి శ్రీనివాస్ అనారోగ్య కారణం తో పాటు పార్టీ హై కమాండ్ నుంచి గ్రీన్ సిగ్నల్ రాకపోవడం వల్ల ఇన్ని రోజులు ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. 2004 కు ముందు ధర్మపురి సంజయ్ తండ్రి చాటు తనయుడుగా శాంకరి విద్య సంస్థను పర్యవేక్షించేవారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరియు ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పాటు డిఎస్ మంత్రిగా ఉండగా నిజామాబాద్ మున్సిపాలిటీ కార్పొరేషన్ గా అప్గ్రేడ్ కావడంతో తండ్రి రాజకీయ వారసుడిగా తొలత నిజామాబాద్ మేయర్ గా ఎన్నికయ్యారు. అక్కడ నుంచి ధర్మపురి సంజయ్ రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. ధర్మపురి ఫౌండేషన్ ద్వారా సంజయ్ తన పుట్టినరోజు వేడుకలకు బదులుగా తాను సేవ (పేదింటి ఆడపిల్లలకు ఉచితంగా పుస్తెలతాడు అందించి సామూహిక వివాహాలు కార్యక్రమాలు తన రాజకీయ జీవితానికి కొత్త ఒరవడికి నాంది పలికింది. దానికి తోడు అత్యవసర సమయంలో చాలామందికి ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. డి ఎస్ వారసుడిగా సంజయ్ ఎదుగుతున్న నందుకు చాలా మందికి గిట్టలేదు. నాడు డిఎస్ వెంట ఉన్న వారి సంజయ్ రాజకీయంగా రాణించడం ఇష్టం లేక అనేక వివాదాలోకి ఇరికించారు. అదే క్రమంలో తాను పలువార్లు ఆరోపణలు ఎదుర్కొనసా పరిస్థితి కూడా ఏర్పడింది. 2009 సంవత్సరంలో డిఎస్ ఎన్నికల్లో ఓటమి, సంజయ్ మేయర్ కాలం ముగియడంతో ఆయన రాజకీయాలకు అంటిముట్టినట్టుగా రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిజామాబాద్ రూరల్ నుంచి 2014లో డిఎస్ పోటీ చేసి ఓటింగ్ తర్వాత సంజయ్ క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్నారు. తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల్లో నైపద్యంలో డిఎస్ టిఆర్ఎస్ పార్టీలో చేరడంతో తండ్రి వెంటనే నడిచిన సంజయ్ టిఆర్ఎస్ పార్టీలో చేరలేదు. తర్వాత కాలంలో సంజయ్ నడిపే విద్య సంస్థల్లో విద్యార్థినులపై వేధింపుల కేసు నమోదు కావడంతో జైలుకు వెళ్లి తిరిగి వచ్చినప్పటి నుంచి దాదాపుగా తాను రాజకీయ జీవితాలకు దూరంగా ఉన్నారు ఈ ఏడాది చివరిలో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని నెలల ముందే సంజయ్ సొంత పార్టీలో చేరడంపై కాంగ్రెస్ బలోపేతానికి అవకాశం ఏర్పడింది. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ఖరారు గురించి ఎవరు అడగకునా రాబోయే రోజులలో టిఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ నిలబడడానికి సంజయ్ రాక పునాదిగా మారనుంది. ఎందుకంటే డిఎస్ ఫ్యామిలీకి నిజామాబాద్ నియోజకవర్గం గుండెకాయ. డీఎస్ సంజయ్ కుట్టి వారి కుల పరంగా మైనార్టీలో ఉన్న ఓటు బ్యాంకు పదిలంగా ఉంది. కాంగ్రెస్ పార్టీకి కంచుకోట లాంటి నిజామాబాద్ నియోజకవర్గ అర్బన్ నియోజకవర్గంగా పునర్ వ్యవస్థీకరించిన తర్వాత దాన్ని ప్రతిష్ట మనకే బారింది. 2009 2011 ,2014, 2019 ఎన్నికలలో ఓటమి తప్పలేదు. నిజామాబాద్ అర్బన్ లో కాంగ్రెస్ పార్టీకి బలమైన ఓటు బ్యాంకు ఉన్న సమర్థుడైన నాయకుడు లేని పరిస్థితి నెలకొంది. వలస నేతలు వరిలో ఉండడంతో ప్రత్యతి పార్టీలకు దీటుగా నిలబడలేని క్యాండిడేట్ దొరకని పరిస్థితి నెలకొంది. సంజయ్ తిరిగి సొంతగూటికి చేరడంతో పార్టీతో పాటు అర్బన్ లో రాజకీయ సమీకరణాలు మారనున్నాయి అని చెప్పవచ్చు. అయితే ధర్మపురి సంజయ్ తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరిన సమయంలో జిల్లా నుంచి ఏ ఒక్కరు నాయకులు లేకపోవడం వల్ల అర్బన్ కాంగ్రెస్ పార్టీ క్యాడర్లలో ఒక రకమైన ఆందోళన నెలకొంది. ఒకవైపు ధర్మపురి సంజయ్ పార్టీలోకి చేరడం వల్ల కాంగ్రెస్ పార్టీకి అర్బన్ లో బలం చేకూర్చిందని కొందరు చర్చించుకుంటుంటే ఆయన పార్టీలో చేరడం వల్ల పార్టీకి ఎక్కువగా నష్టమే జరుగుతుందని పలువురు భావించుకున్నట్టు విశ్వాసనీయా సమాచారం.



# రక్తదానం మరొకరికి ప్రాణదానం

## - ఎమ్మెల్యే సండ్ర



కల్లూరు, మార్చి 26 (మనం న్యూస్): పట్టణ8 లిటిల్ ఫ్లవర్ చర్చి నందు మహా మెగా రక్తదాన శిబిరాని స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు. రక్తదానం మరొకరికి ప్రాణదానం శ్రమల కాలంలో సైతం తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తందానం చేయాలని దృఢ సంకల్పంతో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయటం ఎంతో అభినందనీయమని అన్నారు. ఆదివారం కల్లూరు లిటిల్ ఫ్లవర్ చర్చిలో విచారణ గురువులు ఫాదర్ విన్సెంట్ తపస్ కాల ఆరాధన శ్రమల కాలంలో భాగంగా తల సేమియా వ్యాధిగ్రస్తులకు నిరంతరం రక్తం ఎంతో అవసరమని ఉద్దేశంతోనే మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి తలసీమ వ్యాధిగ్రస్తులకు రక్త అందించటం ఎంతో అభినందనీయమని కొత్తగూడెం ప్రొవిన్షియల్ సుపీరియర్ రెవరెండ్ ఫాదర్ బోల్లి కొండ జయరాజు అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్లూరులో తల సేమియా వ్యాధిగ్రస్తులకు ఎంతోమంది తమ వంతు సహాయంగా బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహించి, ప్రాణాలను కాపాడటం ఎంతో అభినందనీయమని దానిలో భాగంగా శ్రమల కాలంలో ఉపవాసం ఉంటూ రక్తాన్ని దానం చేయటం ఎంతో అభినందనీయమని భక్తి పరవశంతో ఎంతోమంది రక్తదానం చేయటం చాలా సంతోషకరమని ఉపవాసాలు చేస్తున్నప్పుడు పుణ్య కార్యాలు దానధర్మాలు పేదలకు వస్తురూపాన అందించడమే కాక రక్తాన్ని కూడా తల సేమియా వ్యాధిగ్రస్తులు కొరకు మాత్రమే ఇవ్వటం చాలా అభినందనీయమని అన్నారు అను శ్రీ ఎమర్జెన్సీ జనరల్ హాస్పటల్ కంచికచర్ల డాక్టర్ సురేష్ బాబు ,అపెక్స్ మల్టీ స్పెషాలిటీ ఖమ్మం రమేష్ కళ్యాణపు ఏ కె వి రామన్ అపెక్స్

మల్టీస్పెషల్టి ఖమ్మం, షిఫా ఆస్పటల్ డాక్టర్ మరియు డాక్టర్ ఆస్మా స్త్రీల వైద్య నిపుణులు, వీరందరూ ఎంతో గొప్పగా తోటి వారికి సహాయం చేయాలని ఉద్దేశంతో ఉచితంగా వైద్య శిబిరానికి విచ్చేసి రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందించడం .లిటిల్ ఫ్లవర్ చర్చి మరియు లిటిల్ ఫ్లవర్ స్కూల్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఉచిత మెగా వైద్య శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించటం ఎంతో అభినందనీయమని కొని ఆడారు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఖమ్మం నగరంలో తలసీమ వ్యాధిగ్రస్తులు కొరకు మాత్రమే ఈ రక్తాన్ని సేకరించటం ఎంతో గొప్ప విషయమని అన్నారు ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ రెవరెండ్ ఫాదర్ లూర్తు విచారణ సహాయ గురువులు రెవరెండ్ ఫాదర్ దేవదానము స్లైజర్ ఫార్మసీ నిర్వాహకులు నరేష్ మరియు సిబ్బంది కల్లూరు తాసిల్దార్ జంగం బాబ్జీ ప్రసాద్ సత్తుపల్లి రూరల్ సీఐ హనూక్ కల్లూరు మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాలెపు రామారావు, కల్లూరు సొసైటీ చైర్మన్ బోగోలు లక్ష్మణరావు,

వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యక్షులు ,కాటమనేని వెంకటేశ్వరరావు, కల్లూరు మండలం రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు ,మాజీ జడ్పిటిసి మేకల కృష్ణ ప్యారిస్ కమిటీ ప్రెసిడెంట్ యనమాల రవీంద్ర ,కార్యదర్శి కోట కిరణ్ కుమార్, లిటిల్ ఫ్లవర్ చర్చి సిస్టర్లు మర్యాదలం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## రామశెట్టి రోశయ్య రచన పుస్తకాల ఆవిష్కరణ సభ



మధిర, మార్చి 26 (మనం న్యూస్): మధిర పట్టణంలో శ్రీ వెంకటేశ్వర స్వామివారి కల్యాణ మండపంలో ఇటీవల కాలంలో మరణించిన గజల్ కవి బైరి ఇందిరా కి సంతాపం తెలిపారు.ఈ సభరిటైర్డ్ ఇంటర్మీడియట్ బోర్డ్ జాయింట్ సెక్రెటరీ కర్నాటి రామ్మోహన్ రావు అధ్యక్షతన ఉత్సాహభరితంగా పుస్తకాల ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యవేత ప్రముఖ కవి పలు విద్యాసంస్థల అధినేత వచన కవువి అయినా మువ్వా శ్రీనివాసరావు పాత చెప్పులకు పాలిష్,

**ఇక సాగవు... సాగవు,**

నూతన వెలుగులు,ఇల్లూరి మాస్టారు,ధిక్కార స్వరాలు అనే రచనలు రోశయ్య కలము నుండి వెలువడిన ఈ ఐదు పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఖమ్మం కవిరత్నం హెచ్ వి ఎల్ ప్రసాద్ బాబు మాట్లాడుతూ కవులు కళాకారులు మధిర ఎర్రుపాలెం ప్రాంతాల నుండి ఉద్భవించినారని ఈ సందర్భంగా వారిని కొనిఆడారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ అనుమలు భాస్కరరావు,మరొక వక్త సాహితీ అభిమాని అట్లూరి వెంకటరమణ, పద్య, వచన , కావ్య కర్త, నాటక కర్త, ఆధ్యాత్మిక ఉపన్యాసకులు అనేక అంతర్జాల తెలుగు పత్రికల్లో వ్యాసకర్త,సాహిత్య విమర్శకులు,గేయ రచయిత ప్రముఖ కార్టూనిస్ట్ వనం వౌకట వరప్రసాదరావు తిరుమల తిరుపతి దేవస్థానం వ్యాఖ్యాత శ్రీ హరి శంకర శర్మ,తెలంగాణ రాష్ట్ర ప్రజా సాంస్కృతిక కేంద్ర, రాష్ట్ర బాధ్యులు శ్రీమన్నారాయణ సాహితీ అభిమాని జి యాదగిరిరావు మొదలగువారు పాల్గొని రోశయ్య రచించిన పుస్తకాలపై సమీక్ష జరపడం జరిగింది. ఈ కార్యక్రమానంతరం అతిధులను చిరుఆ సత్కారాలతో సత్కరించడం జరిగింది.రామిశెట్టి చైతన్య వందన సమర్పణ తో సభ ముగిసింది.

## రాహుల్ గాంధీపై అనర్హత వేటు బీజేపీ కక్ష సాధింపు చర్యే..



ములకలపల్లి, మార్చి 26 (మనం న్యూస్): రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం ముమ్మాటికీ బీజేపీ కక్ష సాధింపు చర్యలో భాగమేనని జడ్పీటీసీ సున్నం నాగమణి అన్నారు.మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం పై అనర్హత వేటు వేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా జడ్పీటీసీ సున్నం నాగమణి మాట్లాడుతూ..ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని,ప్రశ్నించే గొంతులను నొక్కేయడానికి బీజేపీ యత్నిస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకరరావు, పాలకుర్తి రత్న భూషణం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, పామర్తి కృష్ణారావు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, అనుమల నరసింహారావు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, అచ్చన వెంకటేశ్వరరావు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి , కొండ్రు రవి మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి , ఖాదర్ బాబా , గుంటూరు ముత్తయ్య, మేడిశెట్టి సూరయ్య , నీలం రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ ప్రధాన వేడుకలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు



కరకగూడెం, మార్చి 26 (మనం న్యూస్): మండల పరిధిలోని పద్మపూరం,రేగుళ్ళ,గొల్లగూడెం గ్రామాలలో ని వివాహ ప్రధాన వేడుకలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల.సోమయ్య గౌడ్ హాజరై నూతన వధువుకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సమత్ మోతే సర్పంచ్ ఇర్ప.విజయ్ కుమార్,కొత్తగూడెం ఎంపిటీసి ఎల్లబోయిన. మునీంద్రా సీనియర్ నాయకులు ఇర్ప.సత్యం,యూత్ ప్రెసిడెంట్ గుడ్ల.రంజిత్ కుమార్,బట్టా.బిక్షపతి, చొప్పాల ఉపసర్పంచ్ బోడ. ప్రశాంత్,చప్పిడి.వెంకటేశ్వర్లు, గోగు.వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ రామటెంకి.పూర్ణ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అభివృద్ధి ఆకాంక్షించే వ్యక్తి మల్లు భట్టి విక్రమార్క

మధిర, మార్చి 26 (మనం న్యూస్): మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంసెట్టి కిషోర్ మాట్లాడుతూ నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉన్నటువంటి వ్యక్తి తెలంగాణ రాష్ట్ర సీఎల్పీ నాయకుడు మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మీ దగ్గర గెలిచిన ఎమ్మెల్యే ఎక్కడ అని ప్రశ్నించిన ఓ ఎమ్మెల్సీ తాతా మధు అకాల వర్షానికి జిల్లా మొత్తం పంట నష్టం జరిగితే ఎక్కడైనా మీ పార్టీ నాయకులు పంట పొలాలను పరిశీలించడం గాని రైతులను పరామర్శించడం గాని జరిగిందా ప్రతిపక్ష పార్టీలన్నీ పంటచేలు తిరిగి రైతులను ఓదార్చిన తర్వాత అధికారులు స్పందించి నివేదిక తయారు చేస్తే అప్పుడు ముఖ్యమంత్రి కెసిఆర్ పంట నష్టం జరిగిందని ఆలోచనతో జిల్లా పర్యటన చేయడం జరిగింది తప్ప మీరు గాని మీ మంత్రులు గాని మీ నాయకులు గానీ ఎక్కడైనా ఏ పంట చేలోనైనా తిరిగినారా ఒక నాయకుడు గురించి ప్రశ్నించే ముందు మనం ఎంతవరకు పని చేశాము



అనేది గుర్తుపెట్టుకుని ప్రశ్నిస్తే బాగుంటుంది. మా మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష నాయకుడిగా ఉండటం వలన రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు పాదయాత్ర చేస్తుంటే మా నాయకుడు శంకుస్థాపన చేసిన వాటికి ప్రారంభోత్సవాలు మీరు చేసుకుంటూ మా నాయకుడు ఎక్కడ అని ప్రశ్నించడం ఎంతవరకు సబబు . భట్టి విక్రమార్క నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి ప్రజల అభివృద్ధి ఆకాంక్షించే వ్యక్తి ఆయన ఎక్కడున్నా ప్రజల క్షేమాన్ని కోరుకునే వ్యక్తి అని అన్నారు.ఈ సమావేశంలో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దార బాలరాజు, సైదల్లిపురం సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జహంగీర్, పట్టణం బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్యా,కాంగ్రెస్ నాయకులు కోటా నాగరాజు, మైలవరం చక్రి ,మొదలగు వారు పాల్గొన్నారు.

## సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి దంపతులను సన్మానించిన పొంగులేటి



తల్లాడ, మార్చి 26 (మనం న్యూస్): నేషనల్ ఉత్తమ సర్పంచ్ అవార్డును, ప్రశంస పత్రాన్ని అందుకున్న తల్లాడ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పోట్టేటి సంధ్యారాణి, బ్రహ్మారెడ్డి దంపతులను ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా అవార్డు రావడం పట్ల వారికి అభినందనలు తెలియజేస్తూ శాలువాలు, పూలమాలతో సన్మానించి సత్కరించారు. అవార్డు రావడం ఎంతో శుభ పరిమాణం అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, పోట్టేటి జనార్ధన్ రెడ్డి, తుమ్మలపల్లి రమేష్, రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు నారపోగు వెంకటేశ్వర్లు, యర్రమల వెంకటేశ్వర్ రెడ్డి, ఎర్రి నరసింహారావు, వార్డు మెంబర్ వెంకటేశ్వర రెడ్డి, లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ రిసెప్షన్‌కు హాజరైన డాక్టర్ కోట రాంబాబు



మధిర, మార్చి 26 (మనం న్యూస్): మధిర లోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు జిల్లేపల్లి రాఘవులు కుమారుడి రవీంద్ర బాబు, అపర్ణల వివాహ రిసెప్షన్ వేడుకకు ప్రముఖ వైద్యులు జిల్లా నాయకులు డా.కోట రాంబాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యర్రగుంట రమేష్ , షేక్ సలీం, జిల్లేపల్లి సాంబ,తదితరులు పాల్గొన్నారు.


## డ్రైవర్ రవిని పరామర్శించిన ఎమ్మెల్యే సండ్ర



సత్తుపల్లి టౌన్, మార్చి 26 ( మనం న్యూస్ ): సత్తుపల్లి, కిష్టాపూరం గ్రామానికీ చెందిన ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య డ్రైవర్ గా పనిచేసిన రవికి కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు గాయాలపాలై హాస్పటల్లో వైద్యం చేయించుకుని ఇంటికి రాగా రవిని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వీరితోపాటు జెడ్పీటీసీ కూసంపూడి రామరావు, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొడ్డ శంకరరావు, శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, కొండపల్లి రమేష్ రెడ్డి, కొప్పుల అప్పారావు, మారగాని గురావయ్య, బింతు సత్యనారయణ, దేవరపల్లి రాధ బాబూ, తోటాచర్ల భాను ప్రకాష్, నాగుల మీరా, లక్యా, ఈసోబు, అనుమల వేంకటేశ్వర రావు, మేడా జగ్గారావు, గుత్తా సత్యనారయణ, నాయుడు దుర్గయ్య, నాయుడు పెద్దా మంగారవు, అరేపల్లి నాగేశ్వరరావు, భూక్యా మల్లేశ్వరరావు, అజ్మీరా రమేష్ తదితరులున్నారు.

## వేంసూరు, తల్లాడ మండలాల్లో పొంగులేటి పర్యటన

వేంసూరు/తల్లాడ, మార్చి 26 (మనం న్యూస్): ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి వేంసూరు మండలంలో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా వేంసూరు మండలంలోని చౌడవరం, చౌడవరం తండా, బీరపల్లి, అడసర్లపాడు, అడవి రామన్నపాలెం, చిన్నమల్లెల గ్రామాలను సందర్శించారు. చౌడవరం, చౌడవరం తండా గ్రామాల్లోని రామాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. బీరపల్లి, అడసర్లపాడు, చిన్నమల్లెల గ్రామాల్లో ఇటీవల వివాహం అయిన నూతన వధూవరులను ఆశీర్వదించి నిండునూరేళ్ళు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. పట్టువస్త్రాలను కానుకగా అందించారు. మందపాటి వెంకట్ రెడ్డి కుమారుని పంచెకట్టు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అడవి రామన్నపాలెంలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆర్థిక సాయాలను అందచేశారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ మాజీ ఛైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, అట్లూరి సత్యనారాయణ రెడ్డి, రావి సత్యనారాయణ, బండి వెంకటేశ్వర రెడ్డి, కె. రంగారెడ్డి, వెంకటప్పారెడ్డి, గాయం రాంబాబు, మల్లెల నరసింహారావు, మాజీ జెడ్పీటీసీ బాషా, సర్పంచ్ నాగులు, నాను, జంగా జమలయ్య, వల్లూరి నరసింహా రెడ్డి, బండి శ్రీనివాస





రెడ్డి, భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గడిపర్తి శ్రీనివాసరావు, సర్పంచ్ మందపాటి సత్యనారాయణ రెడ్డి, కె. వెంకటేశ్వర రెడ్డి, సీతా రెడ్డి, బండారి శ్రీను, ఈలప్రోలు వెంకటేశ్వరరావు, జమ్ముల కోటిస్వామి, జమ్ముల శ్రీనివాస రావు, వసంతరావు తదితరులు ఉన్నారు.

**తల్లాడ మండలంలో పొంగులేటి పర్యటన :**

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తల్లాడ మండలంలో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా తల్లాడ మండలంలోని మిట్టపల్లి, నారాయణపురం, ముజ్జునూరు, రంగాపురం గ్రామాలను సందర్శించారు. మిట్టపల్లి గ్రామంలోని శివాలయాన్ని సందర్శించి ప్రత్యేకపూజలు చేశారు. అదే విధంగా పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. అండగా ఉంటానని భరోసా ఇస్తూ ఆర్థిక సాయాలను అందజేశారు. ఇటీవల వివాహం చేసుకున్న పలు నూతన జంటలను ఆశీర్వదించారు. పట్టువస్త్రాలను కానుకగా అందించారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, నారపోగు వెంకటేశ్వర్లు, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, యరమల వెంకటేశ్వర రెడ్డి, ఎర్రి నర్సింహారావు, తుమ్మలపల్లి రమేష్, గొడుగునూరి లక్ష్మీరెడ్డి, పొట్టేటి సంధ్యారాణి, అయిలూరి రాజశేఖర్ రెడ్డి, పోట్రు శ్రీను, మైబూ తదితరులు ఉన్నారు.

## కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం 12వ వర్ధంతి



చండూరు, మార్చి 26 (మనం న్యూస్) : తెలంగాణ సాయుధ పోరాట యోధులు స్వాతంత్య్ర సమరయోధులు మాజీ పార్లమెంట్ సభ్యులు ,సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం 12వ వర్ధంతిని చండూర్ మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో మాదగోని నరసింహ భవనం లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గీత పనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పల్లె శంకర్,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు నలపరాజు రామలింగయ్య మాట్లాడుతూ త్యాగ పురుషుడు ప్రజల మనిషి ధర్మ భిక్షం అని అన్నరు. పార్లమెంట్ ఎన్నికలలో పోటీ చేసిన సందర్భంగా ధర్మబిక్షం 480 మంది అభ్యర్థులపై భారీ మెజారిటీతో గెలుపొందడం వారి చేసిన త్యాగాలకు నిదర్శనమని కొనియాడారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగెల వెంకటేష్,సిపిఐ మండల సహాయ కార్యదర్శిలు పల్లె యాదయ్య,బోడ్డు వెంకటేశ్వర్లు,గీత పనివారాల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు గంట రమేష్, గంట నగేష్, బండమీది వెంకన్న, నక్కపోతు ముత్తయ్య,కర్నాటీ వెంకటేశం, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు దోటి వెంకన్న, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగెల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ధర్మ బిక్షం వర్ధంతి

**- నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం**



మునుగోడు, మార్చి 26 (మనం న్యూస్) : తెలంగాణ సాయుధ పోరాట యోధులుమాజీ పార్లమెంట్ సభ్యుడు గీత పని వాళ్ళ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ బొమ్మ గోని భిక్షం 12 వర్ధంతిని మునుగోడు మండల కేంద్రంలోనీ బస్టాండ్ సెంటర్లో విగ్రహానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురజా రామచంద్రం, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను పూలమాలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ ధర్మ బిక్షంజీవితం ఆదర్శమైందని ముందు తరాలకు వెలుగుని చూపిందని గీసే వాడికే చెట్టు దున్నేవారికి భూమి కావాలని పార్లమెంట్లో గలనెత్తిన మహనీయుడని వారన్నారు వారి ఆదర్శాలను తీసుకొని ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మతోన్మాద పార్టీగా మారి దేశ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ ప్రజల ఆస్తులు తనుకు అనుకూలమైన పారిశ్రామిక వేతలు ఆదాని అంబానీ లాంటి వారికి చౌక ధారణ కట్టబెడుతూ ప్రభుత్వ ఆస్తులను దారతత్వం చేస్తూన్నారని అన్నారు. ఈ మధ్యకాలంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మోడీనీ ప్రశ్నించినందుకు రాహుల్ గాంధీ సభ్యత్వాని రద్దు చేయడం అప్రజాస్వామికమని అన్నారు కేంద్ర ప్రభుత్వం మతోన్మాద ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాల సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షులు దుబ్బ వెంకన్న, సిపిఐ మునుగోడు పట్టణ కార్యదర్శి కురుమూర్తి ముత్తయ్య, ఎం లింగస్వామి, సత్తయ్య, యాదయ్య, సైదులు పాల్గొన్నారు.

## నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం



హాలియా, మార్చి 26 (మనం న్యూస్) : ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ కేసీఆర్ గారు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారి ఆదేశాల మేరకు అనుముల మండలం రామడుగు గ్రామపంచాయతీ వరలక్ష్మి ఫంక్షన్ హల్ లో నాగార్జునసాగర్ శాసనసభ్యులు శ్రీ నోముల భగత్ కుమార్ గారి ఆధ్వర్యంలో తేదీ:27/03/2023 సోమవారం రోజు ఉదయం 11:00 గంటలకు బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుంది.కావున అందరూ సకాలంలో హాజరు కాగలరని బీఆర్ఎస్ అనుముల మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి మండలం లోని జడ్పిటిసి, ఎంపీపీ, మార్కెట్ చైర్మన్ లు, డైరెక్టర్లు,పిఎసిఎస్ చైర్మన్లు, ఎంపిటిసిలు, సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు మెంబర్లు,పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,మండల, గ్రామస్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మనవి. నోట్:మీటింగ్ అనంతరం అందరికి భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరుగుతుంది

## ఉమ్మడి జిల్లాలో ఉత్తమ గ్రామ సర్పంచ్ అవార్డు అందుకున్న మల్లగారి బాగ్యలక్ష్మిశ్రీనివాస్



బీబీనగర్, మార్చి 26 (మనం న్యూస్) : ఉమ్మడి జిల్లా జాతీయ పంచాయతీ పురస్కారాలలో భాగంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార కార్యక్రమంలో బీబీనగర్ సర్పంచ్ మల్లగారి బాగ్యలక్ష్మి శ్రీనివాస్ జిల్లా ఉత్తమ సర్పంచ్ అవార్డును అందుకు న్నారు. ఈ సందర్భంగా ఆదివారం రాష్ట్ర మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి చేతుల మీదుగా భాగ్యలక్ష్మి శ్రీనివాస్ కు అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీచైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఎంపిపి యర్కల సుధాకర్ గౌడ్, జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి



గరిడేపల్లి,మార్చి26,మనంన్యూస్: తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి బీఆర్ఎస్ పార్టీ వస్తుందని కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మరని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గూగులోత్ కృష్ణనాయక్ అన్నారు.మండల కేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ మండల ముఖ్యనాయకులతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.... బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ది సంక్షేమ పథకాలే మళ్ళీ బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఎన్ని జిమ్మిక్కులు చేసిన వారిని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. నేడు గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో ఎంబీఆర్ ఫంక్షన్‌హాల్ నందు జరగనున్న ఆత్మీయ సమ్మేళనంలో కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్, జోగు అరవింద్‌రెడ్డి, గుత్తికొండ వెంకటరమణరెడ్డి పాల్గొన్నారు.

## ధర్మభిక్షం ఆశయ సాధనకు కృషి చేయాలి

**- సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు**



హుజూర్‌నగర్,మార్చి26 మనంన్యూస్: ధర్మభిక్షం ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు అన్నారు. ఆదివారం ధర్మభిక్షం 12 వర్ధంతి సందర్భంగా సీపీఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తెలంగాణ రైతాంగ హక్కుల కోసం, గీత కార్మికుల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు పాలకూరి బాబు, దేవరం మల్లీశ్వరి, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, యల్లావుల రమేష్, దొంతగాని సత్యనారాయణ, మామిడి వెంకయ్య, జడ వెంకన్న, జక్కుల రమేష్, శ్రీను, మామిడి నర్సయ్య, మల్లయ్య, వెంకటేశ్వర్లు, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు...

**- యాదగిరిగుట్ట పట్టణ బస్టాండ్**

**యధావిధిగా కొనసాగించాలి**

**- పల్లా వెంకటరెడ్డి.........**



యాదగిరిగుట్ట ,మార్చి 26 (మనం న్యూస్): యాదగిరిగుట్ట పట్టణ బస్టాండు, పరిసర ప్రాంతాలను ఆదివారం రోజున సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ శాసనసభ్యులు పల్లా వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా పార్టీ బృందం పరిశీలించి స్థానిక ప్రజల ఇబ్బందులను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ దేవుడు ఉన్న యాదగిరిగుట్ట పట్టణ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, యాదగిరిగుట్ట పట్టణ బస్టాండ్ యధావిధిగా కొనసాగించాలని అన్నారు. యాదగిరిగుట్ట దేవాలయ పునర్నిర్మాణ పనులు చేపట్టే ముందే ఇక్కడి స్థానిక శాసన సభ్యురాలు నాయకత్వంలో అఖిలపక్ష పార్టీల సమావేశం ఏర్పాటు చేసి ప్రజలతో చర్చించి సంతృప్తి పరిచి ప్రణాళికను ఏర్పాటు చేసుకొని నిర్మాణ పనులు చేపడితే ప్రజలకు సమస్యలు లేకుండా ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేదని అన్నారు. దేవాలయం బస్టాండ్ ఆధారంగా గతంలో నుండి వేలాదిమంది జీవన ఉపాధి పొందుతున్నారని అన్నారు. అందరి ఉపాధికి నష్టం జరిగే విధంగా ఇక్కడ నిర్ణయాలు జరుగుతున్నాయని అన్నారు. 30 సంవత్సరాల నుండి కొండపైకి ఆటోలు నడుపుకుంటూ ఉపాధి పొందుతున్న ఆటో కార్మికులను నాలుగు ఘాటు రోడ్లు ఉన్నప్పటికీ కొండపైకి అనుమతించకపోవడం వలన ఉపాధి కోల్పోయి కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఒక ఆటో కార్మికుడు ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించాడని ఇది బాధాకరమని అన్నారు.1977 సంవత్సరంలో ఏర్పాటు చేసిన ఈ బస్టాండ్ ఆధారంగా షాపులు, చిరు వ్యాపారులు, లాడ్జిలు, హోటల్లు అన్ని రకాల వ్యాపారాలు నిర్వహించుకుంటూ వేలాదిమంది బస్టాండ్ ఆధారంగా ఉపాధి పొందుతున్నారని, బస్టాండ్ చుట్టూ పట్టణ ప్రజలు తమ స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొని ఉన్నారని అన్నారు. యాదగిరిగుట్ట బస్టాండు దేవస్థానానికి అతి సమీపంలో వచ్చే భక్తులకు బస్సు దిగిన వెంటనే కొండపైకి చేరుకోవడానికి అత్యంత సౌకర్యంగా పట్టణ ప్రజల రవాణా ప్రయాణానికి ఈ బస్టాండు సౌకర్యంగా ఉందన్నారు. బస్టాండ్ ను తరలిస్తే వేలాదిమంది ఉపాధి కోల్పోయి ఇబ్బందులు పడతారని అన్నారు. బస్టాండ్ విషయంలో ఎలాంటి రాజకీయాలు లేవని సమస్యలు ఉత్పన్నమైనప్పుడు రాజకీయ పార్టీలు ఉద్యమాలు చేస్తాయని ప్రజలకు ఇబ్బంది జరగకుండా ఈ న్యాయమైన దానికి మా పార్టీ గా మద్దతిస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఈ ప్రాంతపట్టణ ప్రజలు పడుతున్న ఇబ్బందుల పైన అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటుచేసి చర్చించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, పెరబోయిన మహేందర్, ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు మంద శంకర్,బండి అనిల్ ,గుండ్లపల్లి శ్రీరామ్, బట్టు సతీష్ రాజ్, గుండు నరసింహ, బొజ్జ సాంబేష్, పేర బోయిన బంగారి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాంబశివుడి 12వ వర్ధంతి



భువనగిరి, మార్చి 26 (మనం న్యూస్): భువనగిరి పట్టణంలోని స్థానిక అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సమితి పొలిటికల్ బ్యూరో సభ్యులు కొనపూరి సాంబశివుడి 12వ వర్ధంతిని పురస్కరించుకొని కొనపూరి కవి కేసుత రాములు, వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనపురి సోదరుల అభిమాన ఆత్మీయులతో కలిసి నివాళిలు అర్పించటం జరిగింది. వర్ధ ంతి సందర్భంగా కొనపూరి సోధరులు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరుగని పోరాటం చేయటం జరిగిందని వారి పోరాట స్మృతులను స్మరించుకోవడం జరిగింది. తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండి వారి శ్రేయస్సుకు సహకరించాలని కొనపూరి అభిమానులు అన్నారు.

కొనపూరి సాంబశివుడి స్తూపం వద్ద భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి నివాళిలు అర్పించారు. మరియు కుటుంబ సభ్యులు, అభిమానులతో స్తూపం వద్ద పెద్ద ఎత్తున జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి గ్రంధాలయ చైర్మన్ డా. అమరేందర్ గౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా కో-ఆర్డినేటర్ కొల్పుల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, భువనగిరి టౌన్ అధ్యక్షులు ఏవి కిరణ్, మండల అధ్యక్షులు జనగాం పాండు, మరియు జడ్పిటిసి బీరు మల్లయ, ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి, మార్కెట్ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, బి ఎస్ ఆర్ వి రాష్ట్ర నాయకులు స్వామీ యాదవ్, జిహెచ్ఎంసి కార్పొరేటర్ లలితా యాదవ్, బి ఎస్ ఆర్ వి నాయకులు కంకల కిష్టయ్య, బాలకృష్ణ, వీరేశం యాదవ్, అయోధ్య యాదవ్, సురేష్ యాదవ్, రమేష్, సిల్వెరుయేసు,సబ్బూరి రమేష్, మరియు సర్పంచులు, ఎంపీటీసీలు, కౌసిల్లర్లు, చిందం మల్లికార్జున్, అంకర్ల మురళి, చిన్నం పాండు, ర్యాకెళ్ళ శ్రీనివాస్, మధు, పాండు, మల్లేష్ యాదవ్, అశోక్, అరవింద్, భూమండ్ల శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్ మండలంలో చెలరేగి పోతున్న దుండగులు

**- వరుసగా జరుగుతున్న**

**మేకల దొంగతనాలు...**




బీబీనగర్, మార్చి 26 (మనం న్యూస్) : మేకల చోరీల దుండగులకు అడ్డాగా బీబీనగర్ మండలం కేరాఫ్ గా మారినట్టుంది. ఈ క్రమంలోనే మండలంలోని పలు గ్రామాలలో వరుస చోరీలకు పాల్పడుతూ, జీవాలదారులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు. తాజాగా ఆదివారం అర్ధరాత్రి కొండమడుగు గ్రామంలో తెల్జూరి మల్లేష్ అనే రైతు మంద నుంచి రూ. 2 లక్షల విలువైన 27 జీవాలను గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెల్లారు. విషయం తెలుసుకున్న గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షుడు సోం రమేష్ బాదితుడిని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీసులు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా బాధితుడిచే కలిసి స్థానిక పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో కొలిచెల్మి ఐలయ్య, యాదవ నాయకులు ఊదరి ఐలయ్య, కోల ఐలయ్య, వంగూరి బాలరాజ్, వంగూరి మహేష్, కోల మల్లేష్, తెల్జూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న డా. శివప్రసాద్


**- పోటీ పరీక్షలకు హజరవుతున్న**

**నిరుద్యోగులకు ఇంటర్‌నెట్ సౌకర్యం**



హుజూర్‌నగర్,మనంన్యూస్ః పట్టణానికి చెందిన శ్రీ వెంకటేశ్వర ఫౌండేషన్ చైర్మన్ డా. శివప్రసాద్ గ్రంథాలయంలో వివిధ పోటీ పరీక్షలకు హజరవుతున్న విద్యార్థుల సౌకర్యార్థం 6నెలల పాటు ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించారు. గ్రంథాలయంలో వివిధ పోటీ పరీక్షలకు హజరవుతున్న నిరుద్యోగ యువతియువకులకు ఇంటర్‌నెట్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న విషయం డా. శివప్రసాద్ దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించి రూ. 8వేల చెక్కును అందజేసి 6నెలల పాటు ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించారు. డా. శివప్రసాద్ ఇంటర్‌నెట్ సౌకర్యం ఏర్పాటు చేయడం పట్ల గ్రంథాలయ పాఠకులు, నిరుద్యోగ యువతియువకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర ఇన్‌ఫ్రా వేముల నర్సయ్య, సీపీఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం విభాగంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రథమ ఉత్తమ అవార్డు అందుకున్న బొక్క వసుమతి జైపాల్ రెడ్డి



బీబీనగర్, మార్చి 26, (మనం న్యూస్) : జాతీయ పంచాయతీ పురస్కారాలలో బాగంగా ఉమ్మడి నల్గొండ జిల్లా దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా సామాజిక న్యాయం విభాగంలో ప్రథమ ఉత్తమ సర్పంచ్ గా బీబీనగర్ మండలం అన్నంపట్ల గ్రామ సర్పంచ్ బొక్క వసుమతి జైపాల్ రెడ్డి ముందు వరుసలో నిలిచారు. దీంతో పాటు ఉత్తమ గ్రామపంచాయతి అవార్డును సైతం రాష్ట్ర మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ఆదివారం జిల్లా కేంద్రంలో వసుమతి జైపాల్ రెడ్డి కి అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీచైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, ఎంపీడీవో శ్రీవాణి తదితర అధికారులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



గరిడేపల్లి,మార్చి26, మనం న్యూస్: అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండల పరిధిలో గానుగబండ గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.... ఏకరానికి రూ. 20వేల నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు అప్పయ్య, తిరపయ్య, ఆంజనేయులు, నబీసాహెబ్, పీర్‌సాహెబ్ పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యం కోసం పోరాటం చేస్తాం

**- టిపిసిసి ప్రధాన కార్యదర్శి,**

**నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ కొండేటి మల్లయ్య**

నకిరేకల్, మార్చి 26, (మనం న్యూస్): కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తోందని, ప్రజాస్వామ్యం కోసం పోరాటాలు కొనసాగిస్తామని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ కొండేటి మల్లయ్య అన్నారు. హైదరాబాదులోని గాంధీభవన్లో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీకి మద్దతుగా బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్వహిస్తున్న నిరసన దీక్షకు కొల్లేటి మల్లయ్య ఆధ్వర్యంలో నకిరేకల్ నియోజకవర్గంలో నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు హైదరాబాద్ కు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని దుయ్యబట్టారు. దేశ ప్రజలంతా కేంద్ర రాష్ట్రాల్లో జరుగుతున్న అధికార దుర్వినియోగాన్ని గమనిస్తున్నారని అన్నారు. ప్రజా సంక్షేమాన్ని వదిలిపెట్టిన ప్రభుత్వాలు ప్రతిపక్షాలను ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తూ ఆనందిస్తున్నారని ఎద్దేవ చేశారు. కేంద్రంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ పై ఇప్పటికే ప్రజల్లో వ్యతిరేకత నెలకొన్నదని, వచ్చేది ఇందిరమ్మ రాజ్యమేనని కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి, తెలంగాణలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని చెప్పారు. నకిరేకల్ నుంచి హైదరాబాద్ కు వెళ్లిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు జటంగి వెంకట నరసయ్య, పన్నాల రాఘవరెడ్డి, రాచకొండ లింగయ్య లింగాల వెంకన్న, బడుగుల చంద్రశేఖర్ యాదవ్, ముక్కామల శేఖర్ యాదవ్, గుండా జలంధర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**- బీఆర్ఎస్ మండల నాయకుడు వాకిటి చంద్రశేఖర్ రెడ్డి**

బీబీనగర్, మార్చి 26 (మనం న్యూస్) : యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని బీఆర్ఎస్ మండల నాయకుడు వాకిటి చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పుట్ బాల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను ఆదివారం స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ పోటీల్లో మొదటి విజేతగా భువనగిరి భాను, ద్వితీయ విజేతగా బత్తుల సాయి కుమార్ ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీరా ఆయిలయ్య, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు ములగరం పాండు, బిఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి పంజాల రమేష్ గౌడ్, ఆరుముల్ల జహంగర్, కో ఆప్షన్ సభ్యుడు పెంటబొయిన ఎట్టయ్య, ఆరుముల్ల బాలరాజు, గాండ్ల కృష్ణ, బీఆర్ఎస్ మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి దూసరి మహేష్ గౌడ్ , గ్రామశాఖ ఉపాధ్యక్షులు గాండ్ల బాలరాజు, నాయకులు ఎర్పుల ముత్యాలు, కడెం కిరణ్ కుమార్, వాకిటి అనిల్ రెడ్డి, శివగల్ల నరేష్, మంద భాస్కర్, గుండ్ల మహేష్, సిద్ధుల సందీప్, చిలకగూడెం గణేష్, బాబు, భాను, మణి, విష్ణు, సాయి తదితరులు పాల్గొన్నారు.ఫోటో ఉంది. 26 ఎన్ఎల్జీ 8

## యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**- బీఆర్ఎస్ మండల నాయకుడు వాకిటి చంద్రశేఖర్ రెడ్డి**

బీబీనగర్, మార్చి 26 (మనం న్యూస్) : యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని బీఆర్ఎస్ మండల నాయకుడు వాకిటి చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పుట్ బాల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను ఆదివారం స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ పోటీల్లో మొదటి విజేతగా భువనగిరి భాను, ద్వితీయ విజేతగా బత్తుల సాయి కుమార్ ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీరా ఆయిలయ్య, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు ములగరం పాండు, బిఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి పంజాల రమేష్ గౌడ్, ఆరుముల్ల జహంగర్, కో ఆప్షన్ సభ్యుడు పెంటబొయిన ఎట్టయ్య, ఆరుముల్ల బాలరాజు, గాండ్ల కృష్ణ, బీఆర్ఎస్ మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి దూసరి మహేష్ గౌడ్ , గ్రామశాఖ ఉపాధ్యక్షులు గాండ్ల బాలరాజు, నాయకులు ఎర్పుల ముత్యాలు, కడెం కిరణ్ కుమార్, వాకిటి అనిల్ రెడ్డి, శివగల్ల నరేష్, మంద భాస్కర్, గుండ్ల మహేష్, సిద్ధుల సందీప్, చిలకగూడెం గణేష్, బాబు, భాను, మణి, విష్ణు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## జనచైతన్య యాత్రకు ఘనస్వాగతం



గరిడేపల్లి,మార్చి26, మనం న్యూస్: రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణకై సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర ఆదివారం గరిడేపల్లి మండలంకు చేరుకుంది. ఈ పాదయాత్రలో సీపీఎం రాష్ట్ర కార్యవర్గసభ్యులు జూలకంటి రంగారెడ్డి, జనచైతన్య యాత్ర కన్వీనర్ సుదర్శన్‌రావు, సీపీఎం జిల్లా కార్యదిర్శ మల్లు నాగార్జున్‌రెడ్డిలు పాల్గొన్నారు. సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో జన చైతన్య యాత్రకు ఘనస్వాగతం పలికి వారికి మద్దతుగా ప్రధాన రహదారిపై బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి షేక్. యాకూబ్, వట్టికూటి అంజయ్య, మచ్చ గుర్వయ్య, బాబు, యాదగిరి, బాలయ్య, పుల్లయ్య, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎల్ 2023 తర్వాత ధోనీ రిటైర్ అవుతాడా?



న్యూఢిల్లీ: అంతర్జాతీయ క్రికెట్లో అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్మెంట్ తీసుకున్న మహేంద్ర సింగ్ ధోనీ.. కేవలం ఐపీఎల్ మాత్రమే ఆడుతున్నాడు. అయితే.. మరికొన్ని రోజుల్లో ప్రారంభంకానున్న ఐపీఎల్-16 సీజన్ తర్వాత ధోనీ.. ఈ మెగా టోర్నీకి రిటైర్మెంట్ ప్రకటిస్తాడని ప్రచారం జరుగుతోంది. దీనిపై కెప్టెన్ కూల్ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. ధోనీ అభిమానులు మాత్రం ఈ వార్తలతో ఆందోళనకు గురవుతున్నారు. సాంకేతిక ప్రపంచంలో సరికొత్త సంచలనం, కృత్రిమ మేధ ఆధారంగా పనిచేసే చాట్ జీపీటీని ధోనీ రిటైర్మెంట్ గురించి అడగ్గా అది ఆసక్తికరమైన సమాధానం ఇచ్చింది. ''నా వద్ద ధోనీకి సంబంధించిన అంతర్గత సమాచారం గానీ, అతడి వ్యక్తిగత ఆలోచనలు, ప్రణాళికలు లేవు. అందువల్ల, ధోనీ ఐపీఎల్ 2023 తర్వాత రిటైర్ అవుతాడో లేదో నేను కచ్చితంగా అంచనా వేయలేను. ధోనీ రిటైర్మెంట్ తీసుకోవాలా.. వద్దా అనేది.. అతడి ఫిట్నెస్, ఫామ్, క్రికెట్లో ఇంకా కొనసాగాలనే ఆసక్తి వంటి అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. వీటి ఆధారంగానే అతడు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. రిటైర్మెంట్ అనేది వ్యక్తిగత నిర్ణయం అని గమనించాలి. వ్యక్తిగత పరిస్థితులు, ప్రాధాన్యతల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకోవాలి' అని చాట్ జీపీటీ తనదైన శైలిలో సమాధానమిచ్చింది.'ధోనీ రిటైర్మెంట్ భారత క్రికెట్, చెన్నై సూపర్ కింగ్స్ జట్టుపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతుందనేది కూడా పరిగణనలోకి తీసుకోవడం చాలా ముఖ్యం. ధోనీ భారతదేశంలోని చాలా మంది యువ క్రికెటర్లకు స్ఫూర్తి. అతడి రిటైర్మెంట్ జట్టు నాయకత్వంలో శూన్యతను కలిగిస్తుంది. ఈ అంశంలో నేను కచ్చితమైన సమాధానం ఇవ్వలేను. కానీ, ఈ సమాచారం మీరు ఓ అంచనాకు రావడానికి ఉపయోగపడుతుందని ఆశిస్తున్నా' అని చాట్ జీపీటీ వెల్లడించింది.

# ఫుల్ స్పీడ్‌తో వికెట్లను తాకిన బంతి.. అయినా నాటౌట్‌గా నిలిచిన బ్యాటర్



న్యూఢిల్లీ: క్రికెట్‌లో అప్పుడప్పుడు కొన్ని నమ్మశక్యం కాని సంఘటనలు చోటుచేసుకుంటాయి. శనివారం న్యూజిలాండ్, శ్రీలంక మధ్య జరిగిన తొలి వన్డేలోనూ ఓ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన కివీస్.. 49.3 ఓవర్లలో 274 పరుగులకు ఆలౌటైంది. న్యూజిలాండ్ ఇన్నింగ్స్ జరుగుతున్నప్పుడు ఫాస్ట్‌బౌలర్ కాసున్ రజితా వేసిన మూడో ఓవర్‌లో నాలుగో బంతిని ఫిన్ అలెన్ డ్రైవ్ చేయబోయాడు. కానీ, బంతి బ్యాట్‌కు తగలకుండా ఆఫ్ స్టంప్‌ని తాకింది.ఆసక్తికర విషయం ఏంటంటే.. బంతి అంత వేగంగా సంప్‌ని తాకినా ఒక్క బెయిల్ కూడా కిందపడలేదు. దీంతో ఫిన్ అలెన్‌తో పాటు మైదానంలో ఉన్న ఆటగాళ్లు, కామెంటేటర్లు సైతం ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ సంఘటన జరిగినప్పుడు 9 పరుగులతో ఫిన్ అలెన్ అనంతరం దూకుడుగా ఆడి అర్ధ శతకం (51) పూర్తిచేసుకున్నాడు. అతడు చివరకు రజితా బౌలింగ్‌లో కరుణరత్నెకు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరడం గమనార్హం. 275 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక.. హెన్రీ షిప్లే (5/31), డారిల్ మిచెల్ (2/12), టిక్నర్ (2/20) బంతితో విజృంభించడంతో.. 76 పరుగులకే కుప్పకూలింది. దీంతో కివీస్ 198 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

## అతడే టీమిండియా అత్యుత్తమ ఆటగాడు

### దినేష్ కార్తీక్ వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ ఓటమి అనంతరం టీమిండియా ఆటగాళ్లు ఐపీఎల్‌కు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే చాలా మంది భారత ఆటగాళ్లు ఆయా జట్లతో చేరారు. ఐపీఎల్ 16వ సీజన్ మార్చి 31 నుంచి ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్లో అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లు తలపడనున్నాయి. ఇక ఈ ఏడాది సీజకు ప్రారంభానికి ముందు టీమిండియా వెటరన్ వికెట్ కీపర్, ఆర్సీబీ ఆటగాడు దినేష్ కార్తీక్ క్రిక్‌బజ్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. ఈ ఇంటర్వ్యూలో పాల్గొన్న కార్తీకు ఓ ఊహించని ప్రశ్న ఎదురైంది. ప్రస్తుత భారత జట్టులో కీలక ఆటగాడు ఎవరన్న ప్రశ్న కార్తీక్కు ఎదురైంది. టీమిండియాలో హార్దిక్ పాండ్యా అత్యంత ముఖ్యమైన ఆటగాడు అంటూ కార్తీక్ బదులిచ్చాడు. 'ప్రస్తుత భారత జట్టులో హార్దిక్ పాండ్యా చాలా కీలకమైన ఆటగాడు. ఎందుకంటే హార్దిక్ బ్యాటింగ్, బౌలింగ్ రెండు విభాగాల్లో అద్భుతంగా రాణించగలడు. పేస్ బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్ చేయడం చాలా కష్టం. భారత జట్టులో ఇద్దరు ముగ్గురు స్పిన్ బౌలింగ్ ఆల్రౌండర్లు ఉన్నారు. కానీ ఫాస్ట్ బౌలింగ్ ఆల్-రౌండర్లు చాలా అరుదుగా ఉంటారు. వారిలో హార్దిక్ ఒకడు. పాండ్యా మిడిలార్డర్లో చాలా ముఖ్యమైన ఆటగాడు.చాలా మ్యాచ్లో తన బ్యాటింగ్‌తో జట్టుకు అద్భుతమైన విజయాలు అందించాడు. ఇక బౌలింగ్‌లో కూడా చాలా తెలివగా వ్యవహరిస్తాడు. ఎక్కువ షార్ట్ బాల్స్ వేసి బ్యాటర్లను ఇబ్బంది పెడతాడు. ఆస్ట్రేలియా సిరీస్ ఆఖరి వన్డే మిచెల్ మార్ష్‌ను ఓ అద్భుత బంతితో క్లీన్ బౌల్ చేశాడు. అదేవిధంగా ట్రావిస్ హెడ్ని కూడా పుల్ షాట్ ఆడించి వికెట్ కోల్పోయేలా చేశాడు. హార్దిక్ పాండ్యా లాంటి ఆటగాడు భారత జట్టుకు చాలా అవసరం.అతడుజట్టులోలేకపోతే టీమిండియా రాణించడం చాలా కష్టం' అని క్రిక్‌బజ్ కుఇచ్చిన ఇంటర్వ్యూలో కార్తీక్ పేర్కొన్నాడు.

# నేను సెలక్టర్‌నైనా.. అదే పని చేసేవాణ్ణి

### మాజీ ఆటగాడు శిఖర్ ధావన్




న్యూఢిల్లీ: శిఖర్ ధావన్.. ఒకప్పుడు మూడు ఫార్మాట్లలో టీమ్‌ఇండియాకు కీలక ఆటగాడిగా ఉన్నాడు. రోహిత్ శర్మతో కలిసి ఓపెనింగ్ చేసిన అతడు ఎన్నో మ్యాచ్‌లలో దూకుడుగా ఆడి జట్టుకు విజయాలనందించాడు. ధావన్ నిలకడగా ఆడకపోవడంతోపాటు యువ ఆటగాళ్లు రాణిస్తుండటంతో ఈ మధ్య అతడికి జట్టులో చోటు దక్కడం లేదు. యువ ఆటగాడైన శుభ్మన్ గిల్‌కు సెలక్టర్లు అవకాశాలిస్తున్నారు. అతడు దూకుడుగా ఆడుతూ అన్ని ఫార్మాట్లలో పర్మినెంట్ ప్లేయర్‌గా ఎదుగుతున్నాడు. ఇదే అంశంపై శిఖర్ ధావన్ ఓ షోలో మాట్లాడి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.శుభ్మన్ గిల్‌ని వన్డేల్లోకి తీసుకుని సెలక్టర్లు, కెప్టెన్, కోచ్ సరైన నిర్ణయం తీసుకున్నారని ధావన్ అన్నాడు. 'శుభ్మన్ గిల్ ఇప్పటికే రెండు ఫార్మాట్లలో ఆడుతున్నాడు. టెస్టులు, టీ20లు రెండింటిలోనూ బాగా రాణిస్తున్నాడని నేను భావిస్తున్నాను. అతడు నాకంటే ఎక్కువ అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడుతున్నాడు. ఒకవేళ నేనే సెలక్టర్‌గా ఉంటే.. నాకు బదులుగా శుభ్మన్ గిల్‌కే అవకాశం ఇచ్చేవాడిని' అని ధావన్ అన్నాడు.కెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్ రాహుల్ ద్రవిడ్ తనకు మద్దతుగా నిలిచారని, 2023 ప్రపంచ కప్‌పై దృష్టి పెట్టాలని కోరినట్లు ధావన్ వెల్లడించాడు. ''కెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్ రాహుల్ ద్రవిడ్ నాకు తగినంత మద్దతు ఇచ్చారు. నన్ను క్రికెట్‌పై దృష్టి పెట్టాలని, నా ఫోకస్ తదుపరి ప్రపంచ కప్‌పై ఉండాలని చెప్పారు. 2022లో వన్డేల్లో నేను నిలకడగానే ఆడాను. కానీ, అప్పుడు శుభ్మన్ గిల్ రెండు ఫార్మాట్లలో (టీ20లు, టెస్టులు) రాణిస్తున్నాడు. ఒకట్రెండు సిరీస్‌లలో నా ఫామ్ తగ్గినప్పుడు వారు గిల్‌కు అవకాశం ఇచ్చారు. అతడు వారి అంచనాలకు తగ్గట్టుగా ఆడాడు. బంగ్లాదేశ్‌పై ఇషాన్ కిషన్ డబుల్ సెంచరీతో చెలరేగిపోయాడు. ఆ తర్వాత నేను జట్టుకు దూరమవుతానని ఒక్క క్షణం అనుకున్నాను'' అని ధావన్ చెప్పాడు.

## చెత్త రికార్డు సమం చేసిన డికాక్




న్యూఢిల్లీ: మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా సెంచూరియన్ వేదికగా సౌతాఫ్రికాతో (మార్చి 25) జరిగిన తొలి మ్యాచ్‌లో పర్యాటక వెస్టిండీస్ 3 వికెట్ల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. వర్షం అంతరాయం కలిగించడంతో 11 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా 8 వికెట్ల నష్టానికి 131 పరుగులు చేయగా.. విండీస్ మరో 3 బంతులు మిగిలుండగానే 7 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది.సౌతాఫ్రికా ఇన్నింగ్స్‌లో డేవిడ్ మిల్లర్ (22 బంతుల్లో 48; 4 ఫోర్లు, 3 సిక్సర్లు) మెరుపు ఇన్నింగ్స్‌తో విరుచుకుపడగా.. విండీస్‌ను కెప్టెన్ రోవ్మన్ పావెల్ (18 బంతుల్లో 43; ఫోర్, 5 సిక్సర్లు) అజేయమై విధ్వంసకర ఇన్నింగ్స్‌తో విజయతీరాలకు చేర్చాడు. కాగా, ఈ మ్యాచ్లో సౌతాఫ్రికా వికెట్ కీపర్, బ్యాటర్ క్వింటన్ డికాక్ ఓ చెత్త రికార్డును సమం చేశాడు. ఈ మ్యాచ్లో తొలి బంతికే ఔటైన (గోల్డన్ డక్) డికాక్.. సౌతాఫ్రికా తరపున టీ20ల్లో అత్యధిక సార్లు డకౌట్ అయిన ఆటగాడిగా జేపీ డుమినీ, ఆండైల్ ఫెలుక్వాయో సరసన చేరాడు. వీరు ముగ్గురు టీ20ల్లో 6 సార్లు డకౌటయ్యారు.

# నిఖత్ జరీన్ పసిడి పంచ్..



### వరుసగా రెండోసారి ప్రపంచ ఛాంపియన్!

న్యూఢిల్లీ: మహిళల ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ స్వర్ణాల పంట పండిస్తోంది. ఇప్పటికే రెండు బంగారు పతకాలు కైవసం చేసుకున్న భారత్.. తాజాగా మరో స్వర్ణాన్ని తన ఖాతాలో వేసుకుంది. 50 కిలోల విభాగంలో తెలంగాణ సంచలనం నిఖత్ జరీన్ పసిడి కొల్లగొట్టింది. ప్రత్యర్థి, రెండు సార్లు ఆసియా ఛాంపియన్‌షిప్ గెలుచుకున్న వియత్నాంకు చెందిన గుయెన్ టామ్‌పై 5-0తో విజయం సాధించింది. నిఖత్ జరీన్ వరుసగా రెండో ఏడాది ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచి అదరగొట్టింది.దిగ్గజ మేరీకోమ్ తర్వాత ఒకటి కంటే ఎక్కువసార్లు ప్రపంచ టైటిల్ నెగ్గిన రెండో భారత బాక్సర్‌గా చరిత్ర సృష్టించారు. గతేడాది 52 కేజీల విభాగంలో పసిడి దక్కించుకున్న నిఖత్.. ఈసారి 50 కేజీల విభాగంలో స్వర్ణాన్ని సొంతం చేసుకొని చరిత్ర సృష్టించారు. శనివారం భారత్ రెండు బంగారు పతకాల్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. 48 కేజీల విభాగం నీతు గాంగాస్ 5-0 తేడాతో లుత్సాయిఖాన్ (మంగోలియా)ను చిత్తుచేయగా.. మరోవైపు 81 కేజీల విభాగం టైటిల్ పోరులో స్వీటీ 4-3తో వాంగ్ లీనా (చైనా)పై పోరాడి గెలిచింది.

**గతంలో నిఖత్ మెరుపులు..**

2011 ప్రపంచ జూనియర్, యూత్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం

2014 నేషన్స్ కప్‌లో స్వర్ణం

2015 జాతీయ సీనియర్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం

2018 సెర్బియాలోని బెల్‌గ్రేడ్‌లో జరిగిన టోర్నీలో స్వర్ణం

2019 థాయ్‌లాండ్ ఓపెన్‌లో రజతం

2019, 2022ల్లో స్ట్రాంజా మెమోరియల్లో పసిడి

2022 ఇస్తాంబుల్లో జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం

2022 కామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణం


2023 ఐబీఏ ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో మరో స్వర్ణం

## నన్ను పవన్ కల్యాణ్ సినిమాలో విలన్‌గా అడిగారు: మల్లారెడ్డి



పవన్‌కల్యాణ్ సినిమాలో విలన్‌గా నటించాలని దర్శకుడు హరీశ్ శంకర్ తనని కోరారని తెలంగాణ మంత్రి మల్లారెడ్డి అన్నారు. తనని గంటన్నరసేపు బతిమిలాడినా.. తాను చేయనని చెప్పానన్నారు. ఆదివారం ఉదయం హైదరాబాద్లో జరిగిన 'మేమ్ ఫేమస్' టీజర్ విడుదల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ''మద్యపానం, ధూమపానం, షికార్లు, అమ్మాయిల వెంట పడటం.. ఇలాంటివి చేస్తే ఫేమస్ కారు. కష్టపడి పనిచేస్తేనే సక్సెస్ అవుతారు. పాలమ్మిన.. పూలమ్మిన.. కాలేజీలు పెట్టిన.. టాప్ డాక్టర్లను, సైంటిస్టులను తయారు చేశాను.. అదీ ఫేమస్. కాబట్టి యువత కష్టపడి పనిచేసి అన్నింటా విజయాన్ని అందుకోవాలి. ప్రస్తుతం యువతకు ఎన్నో అవకాశాలు ఉన్నాయి. వాటిని సద్వినియోగ పరచుకోవాలి. దానికి ఎంతో కష్టపడాలి. ఏ ఒక్కరూ షార్ట్‌కట్‌లో సక్సెస్ కాలేరు. 23 ఏళ్ల వయసు ఉన్నప్పుడు నాకు పెళ్లి అయ్యింది. అప్పుడు నా వద్ద ఏమీ లేదు. పాలు అమ్ముకునే వాడిని. కేసీఆర్ ఆశీర్వాదంతో మంత్రిని అయ్యాను. కాబట్టి ఇప్పటికైనా షికార్లు బంద్ చేసి జీవితంలో ముందుకెళ్లడంపై దృష్టి పెట్టాలి. ఈ సినిమా టీజర్ నాకెంతో నచ్చింది. తప్పకుండా సక్సెస్ అవుతుంది. ఇది సక్సెస్ అయ్యాక ఈ హీరోతో నేనొక సినిమా చేస్తా. అలాగే, ఎన్నికలు అయిపోయాక తెలంగాణ యాసలో పలు చిత్రాలు నిర్మిస్తా. హరీశ్ శంకర్ మా ఇంటికి వచ్చాడు. గంటన్నర బతిమిలాడాడు. పవన్‌కల్యాణ్ సినిమాలో విలన్‌గా చేయమన్నాడు. చేయనని చెప్పా'' అని ఆయన వివరించారు.

## ఎన్టీఆర్ పిల్లలకు అలియా భట్ సర్‌ప్రైజ్ గిఫ్ట్..



'ఆర్‌ఆర్‌ఆర్' సినిమాలో సీతగా నటించి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులను అలరించింది అలియా భట్. అలాగే ఈ చిత్రంతో తెలుగు వారికి కూడా ఎంతో చేరువైంది. తాజాగా ఈ అమ్మడు ఎన్టీఆర్ ఇంటికి ఓ గిఫ్ట్ పంపి తారక్‌ను సర్‌ప్రైజ్ చేసింది. ఎన్టీఆర్ పిల్లల కోసం అందమైన దుస్తులను పంపించిన అలియా.. త్వరలోనే తారక్ కోసం స్పెషల్ అవుట్‌ఫిట్ సిద్ధం చేస్తానని తెలిపింది.అలియా రెండేళ్ల క్రితం దుస్తులకు సంబంధించిన బిజినెస్‌ను స్థాపించిన విషయం తెలిసిందే. తాజాగా ఆమె ఎన్టీఆర్ కుమారులు అభయ్ రామ్, భార్గవ్ రామ్‌ల కోసం ప్రత్యేకంగా డిజైన్ చేయించిన డ్రెస్‌లను పంపింది. ఈ విషయాన్ని ఎన్టీఆర్ తన ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు. ''నువ్వు పంపిన ఈ డ్రెస్‌లు పిల్లలకు చాలా నచ్చాయి. వాళ్ల మొహంలో చిరునవ్వులు చూశాను'' అంటూ అలియాకు థ్యాంక్స్ తారక్.. త్వరలోనే తన పేరు మీద కూడా ఇలాంటి గిఫ్ట్ ఒకటి పంపాలంటూ అలియాను ట్యాగ్ చేశాడు. దీనిపై అలియా స్పందిస్తూ..''నీ కోసం ఈద్ స్పెషల్ అవుట్‌ఫిట్‌ను సిద్ధం చేస్తాను' అంటూ ఎన్టీఆర్‌ను స్వీటెస్ట్ అని పేర్కొంది.

# మనం సినిమా

manamcinema

## సినీ పరిశ్రమలో విషాదం..

### యువ నటి ఆత్మహత్య



సినీ పరిశ్రమలో విషాదం చోటుచేసుకుంది. భోజ్‌పురి పరిశ్రమకు చెందిన యువ నటి ఆకాంక్ష దుబే(25) బలవన్మరణానికి పాల్పడింది. తన తదుపరి ప్రాజెక్ట్ షూట్ కోసం ఉత్తరప్రదేశ్లోని వారణాసికి వెళ్లిన ఆమె.. షూట్ పూర్తైన వెంటనే హోటల్ రూమ్‌కు చేరుకుని ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదుకుని దర్యాప్తు చేపట్టారు. ఆమె మృతికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.నటనపై ఉన్న ఆసక్తితో ఆకాంక్ష సినీ పరిశ్రమ వైపు అడుగులు వేసింది. 'మేరీ జంగ్ మేరా ఫైస్లా' అనే చిత్రంతో కథానాయికగా పరిచయమైన ఆమె.. మొదటి సినిమాతో మంచి మార్కులు దక్కించుకుంది. అలా, ఆమె భోజ్‌పురి భాషలో పలు చిత్రాల్లో నటించి అక్కడి ప్రేక్షకులను అలరించింది. ఈ క్రమంలోనే అభిమానులకు చేరువగా ఉండేందుకు ఆమె సోషల్‌మీడియాలో యాక్టివ్‌గా ఉండేది. తరచూ రీల్స్ క్రియేట్ చేసి ఇన్‌స్టాలో షేర్ చేస్తుండేది. శనివారం రాత్రి కూడా భోజ్‌పురిలోని ఓ పాపులర్ సాంగ్‌కు డ్యాన్స్ చేసి నెట్టింట్లో పోస్ట్ చేసింది. ఇంతలోనే, ఉన్నట్టుండి ఆకాంక్ష ఆత్మహత్య చేసుకోవడంపై ఆమె అభిమానులు షాక్ అవుతున్నారు. కారణాలు ఏమై ఉంటాయా? అనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఆకాంక్ష తన సహనటుడు సమర్ సింగ్‌తో ప్రేమలో ఉన్నారు. ఈ విషయాన్ని ఫిబ్రవరి నెలలో అధికారికంగా వెల్లడించారు. ఆకాంక్ష మృతి చెందినప్పటి నుంచి సమర్ ఫోన్ స్విచ్చాఫ్‌లో ఉంది.

## తను పుట్టుకతోనే సూపర్ స్టార్: సమంత




సమంత ప్రధాన పాత్రలో నటించిన సినిమా 'శాకుంతలం'. ఈ సినిమా ఏప్రిల్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేస్తోంది. ఇప్పటికే సమంత పలు ఇంటర్వ్యూలో పాల్గొని ఈ సినిమా గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. తాజాగా అల్లు అర్హ గురించి మాట్లాడింది. ''అల్లు అర్హ తెలుగు చాలా స్పష్టంగా మాట్లాడగలదు. ఈ విషయంలో తన తల్లిదండ్రులను అభినందించాలి. ఎంత పెద్ద డైలాగైనా చాలా తేలికగా చెప్పేస్తుంది. తన సీన్ వచ్చినప్పుడల్లా ముచ్చటేసి నాకు తెలియకుండానే నవ్వుకునే దాన్ని. మొదటి రోజు షూటింగ్లో సుమారు 100 మంది చైల్ ఆర్టిస్టులు పాల్గొన్నారు. అంతమందిలో కూడా అర్హ ఎలాంటి భయం లేకుండా తన డైలాగును ధైర్యంగా చెప్పింది. అర్హకు నటనలో శిక్షణ అవసరం లేదు. తను పుట్టుకతోనే సూపర్ స్టార్'' అంటూ అర్హ నటనపై సమంత ప్రశంసలు కురిపించింది.గుణశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కిన 'శాకుంతలం' సినిమా కోసం సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్నారు. భారీ బడ్జెట్‌తో ప్రతిష్ఠాత్మకంగా రూపొందిన ఈ చిత్రం ఐదు భాషల్లో ప్రేక్షకులను అలరించనుంది. మోహన్‌బాబు, గౌతమి, ప్రకాష్ రాజ్ కీలకపాత్రలు పోషించిన ఈ సినిమాకు అల్లు అర్హ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.

## నయా లుక్‌తో ఫ్యాన్స్‌ను ఫిదా చేస్తున్న ఐకాన్ స్టార్..



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. పుష్పతో పాన్ ఇండియా హిట్ అందుకున్నాడు బన్నీ. పుష్ప కంటే ముందు బన్నీకి స్టైలిష్ స్టార్ అనే ట్యాగ్ సంపాదించారు. తన స్టైల్‌తో ప్రేక్షకులను ఫిదా చేశాడు బన్నీ. ఫిల్మ్ కెరీర్ బిగినింగ్ నుంచి ట్రెండీ క్లోత్స్‌తో.. స్టైలిష్ అవతార్‌లో కనిపిస్తూ యూత్‌ను తన వెనక పడేలా చేస్తుకున్న స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్.. తాజాగా ట్విట్టర్‌లో ఫైర్ పుట్టిస్తున్నారు. తన లేటెస్ట్ అండ్ హాటెస్ట్ లుక్స్‌తో.. అందర్నీ నోరెళ్ల బెట్టేలా చేస్తున్నారు.రింగుల జట్టుతో.. అక్కడక్కడ రాగి వెంటుకలతో.. యాంటీ ఫిట్ షర్ట్‌లో.. పోష్‌గా ఎయిర్ పోర్ట్‌లో నడుస్తూ రీసెంట్‌గా.. మీడియా చిక్కిన బన్నీ.. తన లుక్స్‌తో.. ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నారు. సెకండ్ పార్ట్‌లో పుష్ప రాజ్.. చాలా స్టైలిష్‌గా ఉంటారంటూ అప్పుడెప్పుడో డైరెక్టర్ సుకుమార్ చెప్పిన మాటలకు ఇప్పుడీ నయా లుక్స్‌తో పర్‌ఫెక్ట్‌గా సింక్ అవుతున్నారు. అంతేకాదు.. తన నయా హెయిర్ స్టైల్‌ను అప్పుడే అందరూ ఫాలో అయ్యేలా కూడా చేసుకుంటున్నారు మన ఐకాన్ స్టార్.ఇక సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన పుష్ప రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే మొదటి పార్ట్ విడుదలై సంచలన విజయం సాధించిన విషయం తెలిసిందే. అలాగే పుష్ప 2 షూటింగ్ త్వరలోనే మొదలవనుంది. ఈ సినిమాలో బన్నీ ఊర మాస్ మసాలా గెటప్‌లో కనిపించి అలరించాడు. ఇక పుష్ప2లో ఎక్కువ యాక్షన్ సీక్వెన్స్, ట్విస్ట్‌లు ఉండేలా ప్లాన్ చేస్తున్నారు సుకుమార్.

## నోట్లో సిగరెట్‌తో సూపర్‌స్టార్ అదిరిపోయే లుక్..




సూపర్ స్టార్ మహేష్‌బాబు ప్రస్తుతం త్రివిక్రమ్ కాంబోలో ఎస్‌ఎస్‌ఎంబీ28 చేస్తున్న విషయం తెల్సిందే. హారిక అండ్ హాసిని క్రియేషన్స్‌పై సూర్యదేవర నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ చిత్రంలో మహేష్ సరసన పూజా హెగ్డే, శ్రీలీల నటిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రానికి సంబంధించిన అప్డేట్‌ను మేకర్స్ సడెన్‌గా ఇచ్చి సర్ ప్రైజ్ చేశారు. కొద్దిసేపటి క్రితమే నాగవంశీ ఈ సినిమాను సంబందించిన అప్డేట్ వస్తుంది అని, మహేష్ అభిమానులకు పూనకాలే అని చెప్పి ఇంకా హైప్ పెంచేశారు. ఇక తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ ఫిక్స్ చేశారు. అయితే ఈ ఏడాది మహేష్‌ను అభిమానులు థియేటర్‌లో చూడడం కష్టమనే చెప్పాలి.అవును.. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 13 రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. అంతేకాదు దీంతో పాటు మహేష్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను కూడా మేకర్స్ రిలీజ్ చేశారు. మహేష్ లుక్ చూస్తుంటే అభిమానులు బట్టలు చిచ్చికోవడం ఖాయమని చెప్పాలి. అల్ట్రా స్టైలిష్‌గా కనిపిస్తున్న ఊర మాస్ లుక్‌లోఅదరగొట్టేశాడు.బ్లాక్ షర్ట్, నోట్లో సిగరెట్.. సీరియస్ లుక్ తో నడుచుకుంటూ వస్తున్నట్లు కనిపించాడు.ఇకబ్యాక్ గ్రౌండ్‌లో లారీలు, విలన్లు..మహేష్..విలన్ల దుమ్మురే గొట్టి.. ఎంచక్కా సిగరెట్ తాగి రిలాక్స్ అవుతు న్నట్లు కనిపించాడు. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. మరి ఈ సినిమాతో ఈ కాంబో ఎలాంటి హిట్ అందుకుంటుందో చూడాలి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sri Vari Printers, D.No: 13-7-954/C1, Korlagunta, Tirupathi-517501, Chittor District (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.